





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం 10, మార్చి 2026




- అధ్యక్షుడు డాక్యుమెంట్ రైటర్ దే పైచేయి
- మోసగాళ్ళకే మోసాలు నేర్పిస్తుంటారట ..?
- కాసులు రాలనిది ఆఫీస్ కు రారట
- ముహూర్తాలుంటే పుష్టిగా ఆదాయం
- మాయలు చేయటంలో కొత్తగూడెం రిజిస్టర్ కార్యాలయం దిట్ట

" సాక్షాలతో .. వరుస కథనాలతో మీ " సూర్య " పత్రికలో... "

# జంతర్ మంతర్ రిజిస్ట్రార్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ ) - రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యలయాలు అవినీతి, అక్రమాలకు అడ్డాలుగా మారాయి. ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే సర్కారుకు రిజిస్ట్రేషన్ పన్నులు చెల్లించుకున్నట్లే..కొత్తగూడెం సబ్ రిజిస్టర్లకు, డాక్యుమెంట్ రైటర్లకు ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. లేకుంటే సరైన పత్రాలు లేవని, లింక్ డాక్యుమెంట్లు లేవని సాకులు చూపి నెలల తరబడి తిప్పడం లేదా వేల నుండి మొదలు లక్షల వరకు దండుకోవడం సాధారణ విషయంగా మారిందనే ఆరోపణలున్నాయి. మరికొందరు సబ్ రిజిస్ట్రార్లు ఓ అడుగు ముందుకేసి స్టాంపు డ్యూటీలు సైతం మింగేస్తున్నారని వినికిడి.

2లో

## క్షణికావేశమా...?

- ఆ క్షణంలో తీసుకున్న నిర్ణయమా...???
- ప్రభుత్వ ఉపాధ్యాయురాలి అనుమానాస్పద మృతి

2 లో..


మృతి చెందిన ఉపాధ్యాయురాలు


మృతురాలి ఫైల్ ఫోటో

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ ఒక కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దంపతుల మధ్య ఆదివారం జరిగిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో భార్య కవిత (35) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది. ఈ ఘటనతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. దంపతులకు చెందిన ఇద్దరు చిన్న పిల్లలు తల్లిని కోల్పోయి అనాథలుగా మారడం స్థానికులను కలచివేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

### అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు
- హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై సూచనలు జారీ చేసిన అదనపు కలెక్టర్

3 లో..





## మణుగూరులో 24 మంది విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్

-నలుగురు విద్యార్థినిలకు తీవ్ర అస్వస్థత
-ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలు
-ఆహార భద్రతపై హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం
-రంగంలోకి ఇంటిలిజెన్స్ అధికారులు





2 లో..

### పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల

## పరిపుష్టికి చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్యం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి
- ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2 లో..



ఖమ్మం, సూర్య బ్యూరో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి లో పారిశుధ్యం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



# జంతర్ మంతర్ రిజిస్ట్రార్ ... !

పారిశ్రామిక ప్రాంతమైన భద్రాద్రి జిల్లా దినదిన అభివృద్ధి చెందుతూ ఉండడంతో ఒక్కసారిగా పెరిగిన భూముల ధరలకు రెక్కలు రావడం, రియలేస్టేట్ పెరగడం, భూములు పెద్దఎత్తున చేతులు మారుతుండడం, తద్వారా వాటి రిజిస్ట్రేషన్ లతో సబ్ రిజిస్టర్ ఆఫీసులకు కాసుల పంటను కురిపిస్తూ.. అవినీతికి నిలయాలుగా మారాయి. జిల్లా ఏజన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ యాజమాన్య హక్కులు పరిమితం కావడంతో ప్రభుత్వం పార్టేషన్ డీడ్ ద్వారా కొంత వేసులు బాటు కల్పించింది. పలు ఫైనాన్స్ సంస్థలు సైతం స్థలాలకు ,భూములకు, ఇండ్లకు,గృహ నిర్మాణంలకు పలురకాలుగా లోన్లు ఇస్తుండడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు బార్లు కడుతున్నారు .ఇదే అదునుగా .. డాక్యుమెంట్ రైటర్లను (జిల్లా అధ్యక్షుడు) మధ్యవర్తులుగా పెట్టుకొని డబ్బుంటే చాలు ఎటువంటి పనైనా క్షణాల్లో జరిపిస్తామని నమ్మబలికి 10 నుండి 20 వేలు కార్చయ్యే పార్టేషన్ డీడ్ రిజిస్ట్రేషన్ కి 70 నుండి లక్ష వరకు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ ఇక్కడి అధికారులు తీరు మారకపోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లంచాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, బినామీ లావాదేవీలు, రికార్డుల మాయం వంటి అవినీతి కార్యకలాపాలు సర్వసాధారణం అయ్యాయి. నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు, పత్రాలు ఇవ్వకుండా జాప్యం చేయడం, స్టాంప్ పేపర్ల దందా, బ్రోకర్ ల అరాచకాలు వంటివి ప్రధాన అక్రమాలు ఇక్కడ సర్వసాధారణం.

**– సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో జరిగే ప్రధాన అక్రమాలు:**

లంచాల డిమాండ్: ప్రతి చిన్న పనికి, రిజిస్ట్రేషన్ పత్రాల పరిశీలనకు, డాక్యుమెంట్ల విడుదల కోసం లంచాలు వసూలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ భూములు, నిషేధిత జాబితాలో ఉన్న భూములను బినామీల పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం..రిజిస్ట్రేషన్ పూర్తయిన పత్రాలను సకాలంలో అప్పగించకుండా, అదనపు డబ్బుల కోసం ఇబ్బందులకు గురిచేయడం.. పాత రికార్డులను మార్చడం లేదా మాయం చేయడం, నకిలీ పత్రాలను సృష్టించడం వంటి తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. బ్రోకర్ల ను ఏర్పాటు చేసుకొని తద్వారా లంచాలు వసూలు చేస్తున్నారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో జరుగుతున్న అవినీతిపై ఇటు జిల్లా రిజిస్టర్ అధికారి కానీ, అవినీతి నిరోధక శాఖ అధికారులు కానీ దృష్టి సారించి మూడుపులకు అలవాటు పడి, అడ్డంగా దోచుకున్న అవినీతి సొమ్మును భాగాలు చేసుకుని పంచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**– 76 .59 జీవోలు త్రుంగలోకి**

పైన పేర్కొన్న అవినీతి ..అక్రమ సంపాదనలు ఒక ఎత్తైతే 76 ,59 జీవో లను త్రుంగలో తొక్కి అక్రమ సంపాదన కోసం కొత్తగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు ఎలా వాడుకున్నారో...రిజిస్ట్రేషన్ లు ఎలా చేశారో చుస్తే ప్రధాన డాక్యుమెంట్ రైటర్ అన్వర్ .అధికారుల అవినీతి బాగోతం తెలుస్తుంది .ఇవన్నీ కూడా సాక్షాధారాలతో తరువాయి సంచికలో మీ ముందుకు....

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు...





హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో తిరుగుతూ ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ రూంలో మందుల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు.ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. వైద్య పరిక్షల సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంత మందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. మందుల లభ్యత, ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు.

ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా డి.ఎం.హెచ్.వో. డా. రామారావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.వో. డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. సమీరా, డా. సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మణుగూరులో 24 మంది విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు పట్టణంలోని బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న 24 మంది విద్యార్థినీలు ఆదివారం రాత్రి భోజనం తిన్న తర్వాత వారికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. వీరిల్ నలుగురు మాత్రం తీవ్ర అస్వస్థకు గురైయ్యారని వారిని మణుగూరులోని వంద పడకల ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు.అయితే ఈ విషయం సోమవారం ఉదయం తెలియడంతో హాస్టల్ సిబ్బంది పిల్లలు ఆదివారం వారి తల్లిదండ్రులు తెచ్చిన ఆహారం తినడం వల్లనే విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని అందరికీ తెలిపారు.కానీ విద్యార్థినిలను ఆస్పత్రికి తీసుకువచ్చిన కొందరు హాస్టల్ సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పడశీతో ఇంటిలిజెన్స్ రంగంలోకి దిగింది. అంతే కాకుండా హాస్టల్ దగ్గర లోనికి ఎవరికీ అనుమతి లేదని చెప్పడంతో ఇంటిలిజెన్స్ అధికారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్ లోనికి వెళ్లిన తర్వాత ఫుడ్ పాయిజన్ అయ్యింది మొత్తం 24 మంది విద్యార్థినిలకనే విషయం బయటకు తెలిసింది.ఆదివారం తల్లిదండ్రులు తెచ్చిన ఆహారం తిన్నది నలుగురే ఐతే 24 మందికి ఎలా ఫుడ్ పాయిజన్ అయ్యిందని అధికారులు అడిగిన ప్రశ్నలకు హాస్టల్ సిబ్బంది ఖంగుతిన్నారు.

**–విద్యార్థినిలకు పెట్టిన మాంసం వల్లనే ఫుడ్ పాయిజన్..?**

రెసిడెన్షియల్ స్కూల్లో కనీస ఆహార నియమ నిబంధనలు పాటించక పోవడం వల్ల హాస్టల్లో చేసిన కలుషిత ఆహారం వలన విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని ఇట్టే అర్థమౌతోంది. ఆదివారం పిల్లలకు అందించిన మటన్ ను వెటర్నరీ వైద్యుల చేత తనిఖీ చేయించారా అని నియోజకవర్గ ఇంటిలిజెన్స్ అధికారి రామారావు అడగగా.. లేదని పాల్వంచ నుండి మటన్ తెప్పించామని వార్డెన్ తెలిపారు.అనంతరం చికిత్స చేసిన డాక్టర్ సునీల్ తో మాట్లాడారు.రామారావు వెంట మణుగూరు ఇంటిలిజెన్స్ కృష్ణ ఉన్నారు.ఒకేసారి 24 మంది విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ కావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## క్షణికావేశమా...???



ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భార్యాభర్తల మధ్య జరిగిన గొడవే ఈ ఘటనకు కారణమా...? లేక మరే ఇతర కారణాలున్నాయా...? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

–లొంగిపోయిన భర్త నగేష్

ఈ ఘటన అనంతరం భర్త, ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన నగేష్ తానే తన భార్యను హత్య చేసినట్లు ఒప్పుకుని పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా ఇరువురి మధ్య సఖ్యత లేదని, ప్రతీ రోజూ ఏదో ఒక గొడవ జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు అరుపులు, కేకలు వినబడ్డాయని, ఒక ప్రాణం పోతుందనుకోలేదని చుట్టుపక్కల వాళ్ళు అనుకోవడం కనిపించింది.

**–మృతదేహం పోస్టుమార్టం గదిలో...**

**బంధువులు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో...**

భద్రాచలం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కవిత అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మోర్చరీకి తరలించారు.ఇదిలా ఉండగా, ఘటనకు సంబంధించిన కవిత తరుపు బంధువులు, నగేష్ తరపు బంధువులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చేరుకున్నారు.ఇదిలా ఉంటే వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఉన్న నగేష్ నుంచి హామీ పత్రం ఇవ్వాలని, ఇరువురు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని కవిత తరుపు బంధువులు డిమాండ్ చేయగా, ఎలాంటి హామీ పత్రాలు, సంతకాలు చేయబోనని నగేష్ తరుపు బంధువులు వన్ టౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగా ఇద్దరు పిల్లలతో కొద్దిసేపు బైఠాయించి ఆందోళనకు దిగారు. మృతి ఎలా జరిగిందనే విషయంపై పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి



**ఖమ్మం సూర్య బ్యూరో :** అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి. హెచ్. సి. లు నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ వారి తల్లిదండ్రులతో ఏదైనా సి. హెచ్. సి., జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు. బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని, ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని, వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు. గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్రాలకు అందించాలని అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**





ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్) – జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, ఆహారపదార్థాల నాణ్యత, పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ--ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నప్రసాదా వితరణ..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. సిఐటియు ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు యాదాల జమలయ్య- శ్రావణి దంపతుల చిన్న కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాదా వితరణ చేశారు. ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ ప్రారంభించారు. దంపతులకు శాలువా కప్పి స్వామివారి ఫోటో జ్ఞాపకను చైర్మన్ అందజేశారు. దంపతుల కుమారునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ/ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందులో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని సైన్స్ విభాగాలకు చెందిన ప్రయోగశాలలను సమగ్రంగా పరిశీలించి స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం మరియు భౌతిక శాస్త్రం విభాగాలకు సంబంధించిన ప్రయోగశాలలను ఆయా విభాగాధిపతులు పరిశీలించారు. అదేవిధంగా ప్రయోగశాలల శుభ్రత, భద్రతా ప్రమాణాలు మరియు పరికరాల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. తదుపరి ప్రతి విభాగానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, పరికరాల కొనుగోలు రికార్డులు, వినియోగ వివరాలు, ప్రయోగశాల నిర్వహణ పత్రాలు వంటి పత్రాలను కూడా సవివరంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా జరుగుతున్నట్లు, ప్రయోగశాలలలో ఉన్న పరికరాలు మరియు స్టాక్ వివరాలు సరైన విధంగా నమోదు చేసినట్లు విభాగాధిపతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ప్రయోగశాలల నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కళాశాలలోని సైన్స్ విభాగాల ప్రయోగశాలల నిర్వహణ, పరికరాల సంరక్షణ, రికార్డుల నిర్వహణ సక్రమంగా కొనసాగుతున్నట్లు వెల్లడైంది. విద్యార్థులకు నాణ్యమైన ప్రాయోగిక విద్య అందించడంలో ఈ ప్రయోగశాలలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ భౌతిక శాస్త్ర విభాగ అధిపతి టి ప్రభాకర్ రావు, పి కృష్ణవేణి డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు రూ.50,116 విరాళం

-ఏజెన్సీ గ్రామాలలో విద్యార్థులకు పుస్తకాలు వితరణ.
-గిరిజన గ్రామాలలో సోలార్ తో బోర్
-ప్రత్యేక అన్నదాన కార్యక్రమం.
-సామాజిక సేవలో ముందున్న సోమ వెంకటరెడ్డి





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–మణ్డలపరిధిలోని మొండికుంట గ్రామంలో గత సంవత్సరం నూతనంగా ప్రారంభమైన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల కోసం (ఎస్.ఎస్.ఏ ఏ.) శ్రీ సుబ్రహ్మణ్య అగ్రో ఏజెన్సీ ప్రోప్రైటర్ సోమ వెంకటరెడ్డి రూ.50,116 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు మర్రి మల్లారెడ్డి మరియు కమిటీ సభ్యులకు అందించారు.సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సోమ వెంకటరెడ్డి రైతులకు నాణ్యమైన పెస్టిసైడ్స్ మరియు ఫెర్టిలైజర్స్ అందిస్తూ రైతుల విశ్వాసాన్ని సంపాదించడంతో పాటు ఆయా వ్యవసాయ సంస్థల నుండి గుర్తింపును పొందారు. రైతులకు అవసరమైన సలహాలు, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడం ద్వారా మండలంలో మంచి పేరు సంపాదించారు.సామాజిక సేవలో కూడా ఆయన ముందుంటున్నారు. మొండికుంట గ్రామపంచాయతీలో ఆలయ నిర్మాణానికి, బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతాలైన వెంకటాపురం, మనుబోతుల గూడెం వంటి మారుమూల గ్రామాల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. అదేవిధంగా అక్కడి ప్రజలకు ఉపయోగపడే విధంగా సోలార్ సదుపాయంతో బోరు నిర్మాణం చేయించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనకు ఉన్న దాంట్లో కొంత భాగాన్ని సమాజానికి అందించాలనే తపనతో, మానవత్వంతో ముందుకు వచ్చి సేవలు చేస్తున్న సోమ వెంకటరెడ్డి మండలంలో ఒక ఆదర్శప్రాయ వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయన సేవలను అభినందించారు.

## లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)భారత రాష్ట్ర సమితి ఇల్లందు మండల నాయకులు పూదూరి లక్ష్మీనారాయణ సతీమణి పూదురి లక్ష్మీనరసమ్మ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా సోమవారం ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ లక్ష్మీనరసమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక, మాజీ కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, వాంకుడోత్ తార,పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, మాజీ వార్డ్ మెంబర్ నీలం రాజశేఖర్, యువజన విభాగం, గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్ యాదవ్, సత్తాల హరికృష్ణ, షేక్ చాంద్ పాషా, నెమలి నిఖిల్, బిపిన్ రాథోడ్, సాల్మన్ లు ఉన్నారు.

## విద్యార్థులకు పట్టుదల- ఏకాగ్రత అవసరం

-సైకాలజిస్ట్ కొత్తపల్లి సుప్రియ..



అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–విద్యార్థులు పట్టుదల ఏకాగ్రత అవసరమని, ప్రణాళిక బద్దంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని ప్రముఖ సైకాలజిస్ట్ కొత్తపల్లి సుప్రియ అన్నారు.మండల పరిధిలోని ఎర్రగుంట, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం, సాంఘిక సంక్షేమ/ గిరిజన సంక్షేమ గురుకులాల్లో తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంసిద్ధత కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషన్ స్పీకర్ సునీత పాల్గొని మాట్లాడుతూ మార్చి నెల అంటేనే పరీక్షల నెల అని, విద్యార్థులు ఈ ఒక నెల సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ క్రమబద్ధంగా చదవాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యం వైపుగా ప్రయాణించాలని, పదవ తరగతి అనంతరం చేసే కోర్సులపై అవగాహన కల్పించారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకులాల ప్రిన్సిపల్లు, తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు స్వాతి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు స్వాతి, సౌజన్య పాల్గొన్నారు.

# కలుషిత ఆహారం వల్లనే విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్

-హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు బీసీ గురుకుల విద్యార్థినుల హాస్టల్ లో విద్యార్థులకు అందించేటువంటి ఆహారం కలుషితం అవ్వటం వలనే నలుగురు విద్యార్థినిలు కడుపునొప్పి మరియు వాంతులతో తీవ్ర అస్వస్థకు గురయ్యారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.స్థానిక వంద పడకల ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వెళ్లి వెంటనే వారిని పరామర్శించిన మణుగూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల హాస్టల్స్లో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన ఆహారాన్ని కూడా సరఫరా చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గురుకులాలలో ఆహారం మొదలగు విషయాలలో నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ప్రమాదం జరిగిన సంబంధిత సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడం వారి నిర్లక్ష్యానికి విద్యార్థుల పట్ల వారికున్న బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ మణుగూరు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బోశెట్టి రవిప్రసాద్, పట్టణ అధ్యక్షులు గుర్రం సృజన్, యూత్ నాయకులు జక్కం రంజిత్, ఆవుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన 5కే రన్

– పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 5కే రన్లో మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, సోమవారం ఇల్లందు మునిసిపల్ ఆఫీస్ నుండి జగదాంబ సెంటర్ వరకు 5కే రన్ నిర్వహించారు.ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పెద్దలు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు పురపాలక సంఘం చైర్ పర్సన్ గౌరవ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ గణేష్, మేనేజర్ అంకుషావలి, డిఈ మురళి, ఆర్ఐ, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఏఈ అలీ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు,



## ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)– ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఘన వ్యర్థాల నిర్వహణ, తడి– పొడి చెత్త పై మండల కేంద్రంలోని డంపింగ్ షెడ్లో ఆమె మహిళల సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహనతో డంపింగ్ షెడ్ నిర్వహణ చేస్తే పంచాయతీలకు ఆర్థిక అభివృద్ధి వస్తుందని ఉపసర్పంచ్ మారగాని అశోక్ అన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్, ఏపీవో ప్రమీల, టెక్నికల్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, మహిళా సంఘాల వివోఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై బైండోవర్ కేసు నమోదు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న హైదరాబాద్కు చెందిన మహమ్మద్ మోహిజు ఖురేషిని అశ్వాపురం పోలీసులు అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ముందు హాజరుపరిచారు. తహసిల్దార్ బైంటవర్ కేసు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా జరగకుండా ఐదు లక్షల రూపాయల పూచికత్తులతో పాటు ఒక సంవత్సరం పాటు సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని తెలిపారు.ఇకపై నిబంధనలకు విరుద్ధంగా పశువుల రవాణా చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం

**ఎల్‌బీఎస్‌ఎన్‌ఏఏ డైరెక్టర్ శ్రీరామ్ తరణికాంతి**







కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్‌ఎన్‌ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికాంతి, ఐఏఎస్ తెలిపారు.సోమవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మొక్కను అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ తరణికాంతి మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుండి సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా మొత్తం జనాభా, జననాల రేటు, ప్రజల సగటు జీవనకాలం, వ్యవసాయ భూముల విస్తీర్ణం, రహదారుల పొడవు, అటవీ ప్రాంతాల శాతం, సాగునీటి వనరులు, అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య, డీఆర్‌డీఏ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి సమాచారం సేకరించారు.ప్రతి ప్రభుత్వ అధికారి తన బాధ్యతల నిర్వహణలో నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తమ శాఖల పనితీరుకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర శాఖల కార్యక్రమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి శాఖకు మరో శాఖతో అనుబంధం ఉండే పరిస్థితి ఉంటుందని, అన్ని శాఖల సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .ఈ నేపథ్యంలో ప్రతి శాఖ అధికారి ఇతర శాఖలకు సంబంధించిన కనీసం ఐదు ముఖ్య అంశాలను నమోదు చేసుకోవాలని, అలాగే ఇతర శాఖల అభివృద్ధికి దోహదపడే రెండు సూచనలను కూడా నమోదు చేసి వాటి అమలుకు కృషి చేయాలని సూచించారు.ఈ విధంగా అధికారులు సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఏడాది కాలంలో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.అధికారులు తమ సేవలోకి రాకముందు సాధారణ పౌరులుగా ఎదుర్కొన్న సమస్యలను గుర్తుచేసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి తన విధి నిర్వహణలో 70 శాతం సమయాన్ని కార్యాలయ పనులకు కేటాయిస్తూ, మిగిలిన 30 శాతం సమయాన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ఆలోచించేందుకు వినియోగించాలని తెలిపారు.జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని, తడి చెత్త -- పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక ప్రజా మరుగుదొడ్డి ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అలాగే రవాణా శాఖ పరిధిలో వాహనాలకు తగిన పార్కింగ్ సదుపాయాలు ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఇంటిని ఎలా శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తాడో అదే విధంగా ప్రభుత్వ భవనాల నిర్వహణపై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు. దీంతో భవనాల మరమ్మతుల ఖర్చులు తగ్గడంతో పాటు వాటి ఆయుష్షు పెరుగుతుందని తెలిపారు.జిల్లా జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ జనగణన లెక్కల ప్రకారం విద్యార్థులు, చిన్నపిల్లలు, కార్మికులు ఎంత శాతం ఉన్నారో పరిశీలించాలని, మిగిలిన వారు ఎక్కడ ఉన్నారు, వారు ఏం చేస్తున్నారు అన్న విషయాలను గుర్తించి వారిని అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యం చేసే చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఉన్న వ్యవసాయ భూములకు అనుగుణంగా చెరువులు, కాలువలు, ఫామ్ పాండ్‌లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట కొత్త నీటి వనరుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి జిల్లా అధికారిని ఒక మండలానికి నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ఈ అధికారులు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. పారిశుద్ధ్యం, గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి పలు రంగాల్లో కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ శ్రీరామ్ తరణికాంతి ను సన్మానించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది

**–సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి**




దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–మండలపరిధిలోని అంకంపాలెం గ్రామపంచాయతీ పరిధిలో అంకంపాలెం గ్రామ శివారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన కూరం రాహేలమ్మ, లక్ష్మడు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గురుమూర్తి మాట్లాడుతూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని దీనిని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ఇంటి బిల్లులు సకాలంలో చెల్లిస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నిర్మాణం పూర్తి చేసే విషయంలో సంపూర్ణ సహకారం ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. కాకా రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని ఇది పేదల ప్రభుత్వమని అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే మంచి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి దిగ్విజయంగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేస్తుందన్నారు. ఎన్నో ఏళ్ల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పృధ్వి, వార్డు సభ్యులు కాకా సీత, వల్లెపు వీర్రాజు, నందిగామ గౌతం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకార మహోత్సవానికి ఆహ్వానం

**–టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, భద్రాద్రి జిల్లా యూత్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ను సోమవారం కొత్తగూడెంలోని పొంగులేటి శ్రీను అన్న క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆహ్వానం అందజేశారు. ఇటీవలే టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ను నియమించిన సందర్భంగా మార్చి 12 గురువారం మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాదు గాంధీభవన్ లో డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్ పర్సన్ గా పదవి స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని గద్దల రమేష్ కోరారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ పదవి స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా గద్దల రమేష్ కోరారు.



# కేజీబీవీ ఉపాధ్యాయునుల సమస్యల పరిష్కరించాలి



పాల్వంచ,స్వర్య(మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు దశల వారి ఆందోళనలో భాగంగా మొదటి దశ గా సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనను పాల్వంచలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ముందు పాఠశాలలోని కాంట్రాక్ట్ టీచర్స్, పిజి కాంట్రాక్ట్ టీచర్స్ మరియు బోధనేతర సిబ్బంది అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేజీబీవి ఉపాధ్యాయుల యొక్క అనేక సమస్యలు పరిష్కారం కాలేదని, గత సంవత్సరం సమస్యల పరిష్కారం కొరకు చేసిన 29 రోజుల సమ్మె కాలానికి జీతం ఇంతవరకు చెల్లించలేదని, ఏలాంటి ఉద్యోగ భద్రత లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లను ప్రిన్సిపాల్సిగా, సిఆర్టి లు మరియు పీఈటీలను స్కూల్ అసిస్టెంట్లుగా, పీజీసీఆర్టీలను జూనియర్ లెక్చరర్స్ గా గుర్తించి వారికి కనీస వేతనం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి రాత్రి బస చేసేందుకు ఉపాధ్యాయులను మినహాయించి వారి స్థానంలో కేర్ టేకర్లను ప్రత్యేకంగా నియమించాలని కోరారు. ఈ సమస్యలను సత్వరం పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ నిరసన ప్రదర్శనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాషా, పాల్వంచ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, హరి సింగ్ సోషల్ మీడియా సభ్యులు బి. మంగిలాల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ తులసి, మాధవి, రేణుక, హీరామణి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# అపోహాలు వద్దు... టీకానే ముద్దు

**– గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిరోధానికి హెచ్ పి వి వ్యాక్సిన్**
**–స్వయంగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేసి ప్రారంభించిన డాక్టర్ ఎమ్మెల్యే**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సర్వేకల్ క్యాన్సర్ నిరోధనికి హ్యూమన్ పాపిలోమా వైరస్( హెచ్ పి వి ) టీకా తో దుష్ప్రభావాలు కలిగించదని ఈ టీకా పై ఎటువంటి అపోహాలు, భయాలు పెట్టుకోవద్దని డాక్టర్ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ తెలిపారు. లంకాసాగర్ హిహెచ్ సి ఆద్వర్యంలో హైచ్ పి వి వ్యాక్సిన్ ని సోమవారం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే రాగమయి స్వతహాగా డాక్టర్ కావటంతో ఆమే స్వయంగా బాలికలు వ్యాక్సిన్ వేసి వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రవేశపెట్టారని అన్నారు. హెచ్‌పీవీ టీకా సింగిల్ డోస్ ఒక్కరికి 0.5 మి.లీ మోతాదు ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతీ టీకా డోస్‌కు పూర్తి బాధ్యత ఉంటుందని, టీకా వృథా కాకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. టీకా అనంతరం 30 నిమిషాలు పరిశీలనలో ఉంచడం తప్పనిసరి అన్నారు. ఈ టీకా వలన ఎలాంటి అపోహాలు పడవద్దు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 14 ఏళ్ళు నిండిన బాలికలందరికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకా వేపించేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. అబ్జర్వేషన్ రూములను ఆమె పరిశీలించారు.ఈ టీకా ను బయట వైద్యశాలలో రూ.5 వేలు నుండి రూ. 6 వేలు రూపాయల వరకు ఖర్చు అవుతుందని ఆమె తెలిపారు. బాలికల ఆరోగ్యం, భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచితంగా అందిచి ప్రారంభించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంకసార్ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సౌమ్య, తాసిల్దార్ వీరభద్ర నాయక్, ఎంపీడీవో అన్నపూర్ణ, బానోతు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, బొంతు





సుమలత, చీకటి రామారావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బానోతు పాప, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, కొప్పుల రామరాజు, వేముల కృష్ణయ్య,కర్నాటి భద్రారెడ్డి, భూక్య ప్రసాద్, బోగి హనుమంతు రావు, కణితి సత్యనారాయణ, మల్లెల రాజ, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, లంక సాగర్ పిహెచ్సి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

నల్లగొండ జిల్లా,దేవరకొండ నియోజకవర్గం లో గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో 10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 10 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, అదేవిధంగా రైతులకు బోనస్ ఇచ్చి వ్యవసాయ ఉత్పత్తులను పెంచిన సందర్భంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ బాధ్యత పెరిగిందన్నారు. దీనితో గిడ్డంగుల నిర్మాణాల ఆవశ్యకత పెరిగిందన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇంకో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. మేరకు ప్రక్రియ మొదలు పెట్టాడం జరిగిందన్నారు. ఇప్పటికి 35 చోట్ల గోడౌన్ నిర్మాణములు జరుగు తున్నాయి అన్నారు. మరో 15 ప్రాంతాలలో ప్రభుత్వం స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇన్ని సంవత్సరాలలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ లు ఉంటే ఈ రెండు సంవత్సరాలలో మరోక ఐదు లక్షల టన్నుల గోడౌన్ లను పెంచి పది లక్షల టన్నుల కెపాసిటీనీ గిడ్డంగుల సంస్థ నిర్మాణం చేపట్టబోతుందని తెలిపారు. ఈ ప్రాంతం రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గోడౌన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఈ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ సురేష్,ఆర్.యం.వీరమల్లు,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# 14 సం. పైబడిన ఆడపిల్లలు హెచ్ వి పి వ్యాక్సిన్ తీసుకోవాలి

**– మధిర ప్రభుత్వ వైద్యశాలలో హెచ్ వి పి కాను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ ధని కుమార్**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే హ్యూమన్ పాపిల్లోమావైరస్ ( హెచ్ పి వి )ఇన్ఫెక్షన్‌ను నివారించడంలో సురక్షితమైన హెచ్ పి వి టీకాను స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధనికుమార్ ఆధ్వర్యంలో సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌కు కారణమయ్యే హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఇన్ఫెక్షన్‌ను నివారించడంలో హెచ్ వి పి టీకాను ప్రతి 14 సంవత్సరాల నిండిన 15 సంవత్సరాల లోపు బాలికలు తప్పనిసరిగా తీసుకోవాలని తద్వారా భవిష్యత్తులో స్త్రీలు ఎదుర్కొనే గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చునని ఆమె వివరించారు. ఈ టీకా పూర్తిగా ఉచితం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీ20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు అభినందనలు

## తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

టీ20 ప్రపంచ కప్‌లో అద్భుత విజయాన్ని సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత క్రికెట్ జట్టుకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారత జట్టు ప్రదర్శించిన అద్భుత ఆట దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. టీ20 ప్రపంచ కప్‌లో ఇది భారత జట్టుకు మూడో టైటిల్ కావడం ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. జట్టు ఆటగాళ్ల సమిష్టి కృషి, పట్టుదల, అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణమని కొనియాడారు. కీలక మ్యాచ్‌లలో ఒత్తిడిని జయిస్తూ భారత జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని వివరించారు. భారత క్రికెట్ జట్టు కెప్టెన్, ఆటగాళ్లు, కోచ్‌లు మరియు సహాయక సిబ్బంది అందరూ ఈ విజయానికి ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. దేశం మొత్తం ఆశలు పెట్టుకున్న సమయంలో అద్భుతంగా ఆడుతూ భారత జట్టు మరోసారి ప్రపంచానికి తన సామర్థ్యాన్ని చాటిందని అభిప్రాయపడ్డారు. ఈ విజయం భారత యువతకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంచిన భారత క్రికెట్ జట్టుకు దేశ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా భారత జట్టు ఇలాంటి విజయాలను సాధిస్తూ దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రపంచ క్రీడా వేదికలపై భారత జెండాను ఎగురవేస్తూ మరిన్ని విజయాలను సాధించాలని ఆటగాళ్లకు శుభాభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రీ వితరణ..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించారు.మండలంలోని గుబ్బగుర్తి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు వారంలో జరగనున్న కామన్ పరీక్షలు నేపథ్యంలో పరీక్ష సామగ్రిని విత్తరణగా అందించారు.ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కరామత్ అలీ,సర్పంచ్ దంతాల ప్రశాంతి మాట్లాడుతూ ఈ నెల 14నుండి ప్రారంభం కానున్న కామన్ పరీక్షలలో ఉన్నత లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ఎటువంటి బయంలేకుండ వ్రాసి మంచిఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివనారాయణ,ఉపాద్యాయులు మురళీకృష్ణా, జగదేశ్,లలిత భారతి,సుజాత, రాంబాబు,వెంకటేశ్వర్లు,పుల్లచారి,చైర్మన్ నాగమణి ,గ్రామపెద్దలు దంతాల నరసింహారావు తదితరులు పాల్గొని ట్రస్ట్ చైర్మన్ పరిశ.పుల్లయ్య ను అభినందించారు.

## మంత్రి తుమ్మలను ఆహ్వానించిన కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ల వెంకటరెడ్డి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం నగరం 16వ డివిజన్లో శ్రీ సీతారామచంద్రస్వామి దేవ స్థానం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం గణపతి ఆలయం లక్ష్మీదేవి ఆలయం ముత్యాలమ్మ తల్లి ఆలయం మైసమ్మ తల్లి ఆలయం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దీంతోపాటు బొడ్రాయి ఈనెల 21 నుండి 25 వరకు తలపెట్టిన ప్రతిష్ట పూజ కార్యక్రమాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు ఆళ్ల వెంకటరెడ్డి తదితరులు సోమవారం ప్రత్యేకంగా హైదరాబాదులో మంత్రిని కలిసి ఆహ్వానిం చారు. ప్రారంభ రోజైనా తొలి రోజు బుధవారం ఉదయం 9:50 9 నిమిషాలకు మరొకసారి నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్పరాశ మహో త్సవ ముహూర్తమున ఆలయాలతో పాటు ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పా ట్లు చేసింది. ఆలయాల నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దాతల నుండి విరాళాల ద్వారా సేకరించి ఆలయాల నిర్మాణాలు పూర్తి చేశారు. మం( తిని కలిసిన వారిలో ఆళ్ల అంజిరెడ్డి బండారు నరసయ్య చిలుకూరి కోటేశ్వరరావు ఆకుల వినయ్ సతీష్ రెడ్డి పాశం బ్రహ్మారెడ్డి ఉన్నారు.

## రసాబసగా కాచవరం గ్రామసభ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని కాచవరం గ్రామంలో సోమవారం జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. సర్పంచ్ షేక్ ఫాతిమాభి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో10 లక్షలు ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన ఈవో బిల్డింగును నిర్మించుకు నేందుకు స్థల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గత గ్రామసభ తీర్మానంలో ఈవో బిల్డింగు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్మించే విధంగా సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపారు. దీనిపై గ్రామంలోని కొందరు గ్రామ అవసరాలకు ఉపయోగపడుతున్న గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈవో బిల్డింగు నిర్మించడానికి వీలులేదని వేరేచోట నిర్మించాలని పట్టుపట్టారు. సర్పంచ్ ఫాతిమాభి గ్రామస్థులకు నచ్చ చెప్పేందుకు విశ్వ ప్రయత్నం చేసిన ఇరువర్గాల వారు వినకుండా పరస్పరం వాగ్వాదం చేసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ద్వారా గ్రామ అభివృద్ధి సాధించాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యానని అయినా గ్రామ కాంగ్రెస్ నాయకులే అభివృద్ధి పనులకు అడ్డగిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ సభకు హాజరైన మెజార్టీ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కనే ఈవో బిల్డింగ్ నిర్మించాలని సర్పంచ్ ని,గ్రామ కార్యదర్శి కోరారు. దీనిపై మరో వర్గం వారు గ్రామపంచాయతీ ఆవరణలో కట్టటానికి వీలులేదని ఉన్నతాధికారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని పోయి వేరే చోట ఏర్పాటు చేసే విధంగా మాట్లాడదామని మూడు రోజులు అవకాశం ఇవ్వాలని కార్యదర్శి ని కోరడంతో కార్యదర్శి ఎం పి ఓ గంధం శ్రీలక్ష్మి కి ఫోన్ ద్వారా విషయాన్ని తెలిపారు. ఎంపీ ఓ తిరువర్గాలకు నచ్చజెప్పి వాళ్ళు అడిగిన టైం ఇచ్చి మూడో రోజు సమావేశం ఏర్పాటు చేసి ఈవో బిల్డింగు నిర్మాణానికి స్థలం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీఓ సూచనకు ఇరువర్గాలు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఫాతిమాభి,ఉపసర్పంచ్ రాయల రామచంద్రరావు, కార్యదర్శి నరసింహరావు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,డ్వాక్రా మహిళలు,గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెచ్ పీ వి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా

**– స్వయంగా బాలికలకు టీకా వేసిన ఎమ్మెల్యే మట్ట.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఆసుపత్రిలో సోమవారం నాడు గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు నిర్వహించిన హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రవేశపెట్టేరు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నే స్వయంగా బాలికలకు టీకా వేశారు, హెచ్‌పీవీ టీకా సింగిల్ డోస్ ఒక్కరికి 0.5 మి.లీ మోతాదు ఇవ్వబడుతుందన్నారు. ప్రతీ టీకా డోస్‌కు పూర్తి బాధ్యత ఉంటుందని, టీకా వృథా కాకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టీకా వేయించే ముందు బాలిక ఖాళీ కడుపుతో ఉండకూడదన్నారు. వయస్సును ఫొటో ఐడీ ద్వారా నిర్ధారించాలని, అలాగే యూ–విన్‌లో ఓటీపీ కోసం తల్లిదండ్రులు, సంరక్షకుల మొబైల్ నంబర్ అందుబాటులో ఉండాలని సూచించారు. ఇప్పటికే టీకా తీసుకున్నట్లైతే సంబంధిత వివరాలను యూ–విన్‌లో నమోదు చేయాలన్నారు .టీకా అనంతరం 30 నిమిషాలు పరిశీలనలో ఉంచడం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు సన్మానం

**ఖమ్మం రూరల్ (మేజర్ న్యూస్):**



పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ షీ టీమ్స్ మరియు ఉమెన్ సేఫ్టీవింగ్ ఖమ్మం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల 15 మంది మహిళా పారిశుధ్య కార్మికులకు శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ శివ నాగుల శ్రీనివాస్ గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం నాడు మహిళా కార్మికులను సత్కరించడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు కూడాను బాధ్యతతో మహిళలను గౌరవించి వారి అభిప్రాయాలకు విలువనివ్వాలని పారిశుధ్య కార్మికులు చేసే సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్మికుల కష్టాలను గుర్తించి ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రత పాటిస్తే వీధులు మాత్రమే కాదు మనం ఉంటున్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని తద్వారా అందరం ఆరోగ్యం వంతులుగా జీవించవచ్చని హితవు పలికారు. రెండవ డివిజన్ వార్డు కౌన్సిలర్ ఏనుగు స్వరూప మాట్లాడుతూ మహిళలు ఆడపిల్లలను గౌరవించి వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించిన నాడే నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో మహిళలపై ఆడపిల్లలపై అనేక రకాల ప్రకృత్యాలు జరుగుతున్నాయని గృహహింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున పౌరులందరూ బాధ్యతతో మెలగాలని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం నందు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాయుడు, ఏ హెచ్ టి యు బాధ్యులు భాస్కర్, ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ వి రాజేష్ షీ టీమ్స్ రుక్మిణి శోభారాణి సౌజన్య కిరణ్ , స్థానిక నాయకులు ఏనుగు మహేష్ , సుజాత, డాక్టర్ రహీం తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**-రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**-పొంగులేటి రాఘవరెడ్డి సరోజినీ ట్రస్ట్ ద్వారా ఆసుపత్రికి స్థలం వితరణ**



**కల్లూరు మార్చి 9(సూర్య న్యూస్)**

గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించటమే లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత గ్రామం అయినా నారాయణపురం గ్రామంలో హాస్పిటల్ నిర్మాణం కోసం రాఘవరెడ్డి సరోజిని ట్రస్ట్ ద్వారా ఆ గ్రామ అభివృద్ధిలో భాగంగా, నాయకులు మంత్రి సోదరుడు అయిన ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆ స్థలాన్ని సేకరించి, దాన్ని ట్రస్ట్ ద్వారా కొనుగోలు చేసి సోమవారం ఆస్థలాన్ని గ్రామస్థులకు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధికి మా వంతు కృషి భవిష్యత్తులో ఎల్లప్పుడూ ఉంటుందని మన మంత్రి గారైన అన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో మన గ్రామమే కాక మన మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అలాగే మీ అందరి ఆశీస్సులు అన్నయ్యకు ఎల్లప్పుడూ అలాగే ఉండాలని కోరుకుంటూ మన గ్రామాల అభివృద్ధికి గ్రామ పెద్దలుగా ఆ గ్రామ నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. మంత్రి గారి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కొర్లగూడెం పిఎసి చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి ,మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి గ్రామపంచాయతీ సెక్రెటరీ నరసింహారావు, గ్రామ సర్పంచ్ గొల్లమందల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు గొల్లమంద రవికాంత్, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో స్త్రీలదే కీలక పాత్ర - గుండాల కవిత

## యస్.బి.ఐ.టి.లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్త్రీ అనేక పాత్రలలో తన వంతుగ సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తునట్లు యస్.బి.ఐ.టి. కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. కుటుంబ వ్యవస్ధను బలపరచడంతో ఆర్ధికంగా, సామాజికంగా స్ధిరమైన దేశాన్ని నిర్మించగలుగుతన్నారని వారు అభిప్రాయపడ్డారు. సోమవారం స్ధానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకులలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కవిత జ్యోతిప్రజ్వలన అనంతరం విద్యార్ధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శాతాబ్దాలుగా అనుభవించిన అణిచివేతను, అసమానతలను గుర్తు చేస్తూ నేడు ఆకాశంలో సగం-అవకాశాలలో సగం అని ఉద్యమించే స్ధాయికి ఎదగడానికి పోరాడిన స్త్రీ మూర్తులను వారు కొనియాడారు. మహిళలు తమపై తాము నమ్మకం కలిగి ఉండాలని, తద్వారా స్వయం శక్తిగా ఎదిగే అవకాశం ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. కేవలం 15000 మంది మహిళలతో ఆరంభమైన మహిళా ఉద్యమం నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకునే స్ధాయికి తీసుకురాగలిగిందని, ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని వారు అభిప్రాయపడ్డారు. అధిక పని గంటలు, తక్కువ వేతనం మరియు ఓటు హక్కు లేకపోవడం వంటి సామాజిక రుగ్మతులను ఇలా పోరాడి సాధించినవేనని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ స్త్రీలను పూజించక పోయినా, గౌరవించటం నేర్చుకోవాలని విద్యార్ధులకు సూచించారు. ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు బయటి ప్రపంచాన్ని అర్ధంచేసుకుని తన పాత్రను దిద్దుకోవాలని తద్వారా దేశాభివృద్ధిలో తన కంటూ స్ధానాన్ని నిర్మించుకోవాలని సూచించారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్ధినుల నృత్య ప్రదర్శన, సాంప్రదాయ వేషధారణ మరియు వ్యాసరచన పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, మహిళా అధ్యాపకులు డా॥ కె. స్ఫూర్తి, డా॥ సుప్రియామీనన్, డా॥ పద్మావతి, డా॥ కె. యోజన, యస్. నాగమణి, యన్. సవిత, యస్. సరిత, పి. గ్లోరివిక్టోరియా, పి. హిమబింధు, కె. మీనా, సాహిస్తామీర్జా, విద్యార్ధినిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికాంలను ఆదేశించారు .కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరపున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలంలో సారధి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని, తమకు ఆర్ధిక సహాయం చేసి, మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం పట్టణానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరి అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చే పరీక్షా సామాగ్రి పంపిణీ







**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**
ముదిగొండ మండలపరిధిలోని యడవల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్ధులకు పరిశసీ తారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు పరీక్షా సామాగ్రి అందించారని ప్రధానోపాధ్యా యులు యం. నాగలక్ష్మి తెలిపారు. నిరుపేద విద్యార్ధులకు ఉపయు క్తంగా అడిగినదే తడవుగా పరీక్షా సామాగ్రి అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులకు విద్యార్ధులు, ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు.సోమవారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరీక్షాసామాగ్రిని విద్యార్ధులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిశ్రీనివాసరావు, యం. ఆనందకుమార్, ఆర్. లింగయ్య, పిపద్మావతి, ఎస్. సునీత, వి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం







**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్:**
విద్యారంగంలో విద్యార్ధులకు ఉపయు క్తంగా పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం అని యం. వెంకటాయపాలెం ప్రధానోపాధ్యా యులు జి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం నాడు పాఠశాలలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అందజేసి మాట్లడారు. జిల్లాలో పలు పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఫర్నిచర్ సమకూర్చిందని, అదే సమయంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్ధుల ఉన్నత విద్యకు ట్రస్ట్ చేయూత గా నిలిచిందని ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్ర మంలో నవీన కుమార్, మరియాకృపాబాయి, జగదీష్, సునీత, రవీంద్ర, వాణి, పాండయ్య, వెంకటేశ్వరరావు, ఉషారాణి, టివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తుమ్మల కృషి...ఖమ్మంలో సింథటిక్ ట్రాక్





-క్రీడా సదుపాయాల దిశగా మంత్రి తుమ్మల అడుగులు
-రూ.8.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల అథ్లెటిక్ ట్రాక్
-పటేల్ స్టేడియంలో శరవేగంగా నిర్మాణ పనులు
-పది రోజుల్లో అందుబాటులోకి రానున్న ట్రాక్
-జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా సర్దార్ పటేల్ స్టేడియం
-ఖమ్మం యువత, క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియం త్వరలో అత్యాధునిక క్రీడా సదుపాయాలతో కొత్త రూపుతో క్రీడలకు నూతన వేదిక కానుంది. క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ కల్పించాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.8.50 కోట్ల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ పనులు శరవేగంగా సాగుతుండగా, మరో పది రోజుల్లో పూర్తి చేసుకొని అందుబాటులోకి రానుంది. ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునిక సౌకర్యాలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కొనసాగుతోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. సుమారు రూ.8.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఖమ్మం స్టేడియం జాతీయ, అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు అనువైన వేదికగా మారనుంది.

**క్రీడా సదుపాయాల దిశగా తుమ్మల అడుగులు....**

ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లాలోని స్టేడియాల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ వేదికలు, ఇతర సౌకర్యాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

**సింథటిక్ ట్రాక్‌తో అద్భుత ప్రయోజనాలు....**

సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం వల్ల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు లభించనున్నాయి. ఈ ట్రాక్ మన్నికైన, స్థిరమైన మరియు సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉండటం వల్ల అథ్లెట్లు వేగవంతమైన సమయాలను సాధించడానికి సహాయపడుతుంది. అలాగే గాయాల ప్రమాదం తగ్గించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో కూడా ఈ ట్రాక్‌పై శిక్షణ కొనసాగి ంచవచ్చు. కనీస నిర్వహణతోనే దీర్ఘకాలం ఉపయోగించుకునేలా ఇది రూపొందించబడింది.సహజ మట్టి ట్రాక్‌తో పోలిస్తే సింథటిక్ ట్రాక్ అథ్లెట్లకు మెరుగైన ఉపరితలం, సౌకర్యం అందిస్తుంది. మట్టి ట్రాక్‌పై సాధన చేసి సింథటిక్ ట్రాక్‌పై పోటీల్లో పాల్గొన్నప్పుడు సుమారు 1.5 నుండి 2 సెకన్ల వరకు తేడా రావడం వల్ల పతకాలు కోల్పోయే పరిస్థితులు ఎదురవుతాయని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అందువల్ల జిల్లా స్థాయి నుంచే సింథటిక్ ట్రాక్‌పై శిక్షణ చాలా అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

**క్రీడాకారుల్లో ఆనందం.....**

సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న ఈ ట్రాక్ వల్ల ఖమ్మం జిల్లా యువతకు అథ్లెటిక్స్‌లో మరింత ప్రోత్సాహం లభించనుంది. ఇప్పటికే సీఎం కప్--2024 క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు 12 బంగారు పతకాలు సాధించడం విశేషం. సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ పొందిన ఈ క్రీడాకారుల విజయాలు జిల్లాలో అథ్లెటిక్స్‌కు ఉన్న ప్రతిభను చాటుతున్నాయి. ఇప్పుడు సింథటిక్ ట్రాక్ అందుబాటులోకి వస్తే జిల్లాలో మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు పెరుగుతాయని క్రీడాభిమానులు భావిస్తున్నారు. ఖమ్మం నగరంలో ఈ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**ట్రాక్ ప్రత్యేకతలు....**

సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మాణం, అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు, అన్ని వాతావరణాలకు అనుకూలం, గాయాల ప్రమాదం తగ్గింపు, వేగవంతమైన ప్రదర్శనకు సహకారం, జాతీయ, అంతర్జాతీయ పోటీల నిర్వహణకు అనువైన వేదిక...

# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి ....

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం
నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):






ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వ కర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 2025-26 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఎ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటిసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఏస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్‌బీఐ ఎల్‌డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజిత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా

# చిన్నారుల భరతనాట్య ప్రదర్శన

-ఆకట్టుకున్న చిన్నారి జశ్విత శ్రీ భరతనాట్య కళాకారుని ప్రదర్శన





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నారీ శక్తి మరియు ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమంలో చిన్నారుల భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురి కల్చర్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న తెలంగాణ చీఫ్ కో ఆర్గనైజేషన్ ఈసంపల్లి నాగేష్ మాట్లాడుతూ అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ చీఫ్ కో ఆర్గనైజేషన్ వారు మహిళా దినోత్సవ సందర్భంగా అవార్డ విజేతలకు అవార్డులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు తెలంగాణ ప్రజా జీవన పార్టీ అధ్యక్షులు చుండు శోభన్ బాబు, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు నాగపత్రి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విజేతలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# స్త్రీ గౌరవం - సమాజ అభివృద్ధికి పునాది

## -దేశ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర
## -డాక్టర్ కాపా చంద్ర కళ మురళీకృష్ణ

**వైరా సూర్య ఆర్సి :-**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కె వి సి ఎం రెసిడెన్షియల్ స్కూల్ నందు క్లబ్బుల అధ్యక్షులు వై బుచ్చి రామారావు . జాలా పుల్లారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు. ఒక చిన్నారిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, శక్తి స్వరూపిణిగా ఇలా స్త్రీ జీవితంలో ఎన్నో పాత్రలు పోషిస్తూ, కుటుంబ బాధ్యతలను తన భుజాలపై మోస్తుంది అని, మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని,మహిళలకు విద్య, ఆత్మవిశ్వాసం, అవకాశాలు కల్పిస్తే వారు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. లయన్స్ కంటి హస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నేటి మహిళలు విద్య, సాంకేతికత, వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాజకీయ రంగంలో కూడా ఈరోజు మహిళలు దూసుకుపోతున్నారనిఈ రోజు కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు కాకుండా, మహిళల హక్కులతో పాటు, సమాజంలో వారికి ఉండాల్సిన గౌరవాన్ని గుర్తుచేసుకునే రోజు అని పూర్వం నుండి ఇప్పటి వరకు, ఎందరో మహిళలు ఎన్నో అడ్డంకులను ఎదిరించి, ఆత్మగౌరవంతో నిలబడి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకుంటూ. శాస్త్ర సాంకేతిక రంగం నుండి అంతరిక్షం వరకు, క్రీడల నుండి రాజకీయాల వరకు,స్త్రీలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు అని అన్నారు. ప్రిన్సిపల్ పాసంగుల పాటి రాధికమాట్లాడుతూ మహిళలు కుటుంబం,





సమాజం, దేశ నిర్మాణంలో కీలక స్థానాన్ని కలిగి ఉన్నారని, విద్యార్థినులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేయాలని సూచించారు అనంతరం మహిళలందరిని శాలువాలతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా మహిళా సెలబ్రేషన్ చైర్మన్ ఉంద్రు వరలక్ష్మి లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్బు సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ ఉయ్యూరు రామకృష్ణ గజ్జల కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు గజ్జలమణి నాళ్ల నాగమల్లేశ్వరి సుగ్గల మాధవి రంగా వాసవి నూకల అన్నపూర్ణ మిట్టపల్లి అనురాధ జాలమహాలక్ష్మి 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి మాదినేని నాగరాణి ఏడు నూతల శ్రీదేవి చింతోజు సీత పెనుగొండ ఉపేందర్ రావ్ రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ ఏపూరి రాజారావు గంగవరపు కిషన్ రాయి టీచర్లు బి శారద జరీనా బేగం పావని పి శారద ఎస్ కే గౌసియా మౌనిక తదితరులు పాల్గొన్నారు..

# ప్రారంభానికి నోసుకొని కల్లూరు ఏరియా ఆసుపత్రి భవనం

## 17వ వార్డు యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్
### -అలంకార ప్రాయంగా నిలిచిన సిహెచ్సి ఆసుపత్రి భవనం
### -ఏళ్లు గడుస్తున్న అందని సిహెచ్సి వైద్య సేవలు
### -భర్తీ కానీ వైద్యుల పోస్టులు అందుబాటులో లేని పరికరాలు ,నిలిచిన సర్జరీలు
### పాలకులు చొరవ చూపాలని కోరుతున్న ప్రజానీకం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 9 :**

మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మించిన ఏరియా ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తయి ఏళ్లు తరబడి కావస్తున్న నేటి వరకు ప్రారంభమునకు నోచుకోక అలంకార ప్రాయంగా నిలిచింది మరోవైపున ఈ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు అందించేలా ఈ భవన నిర్మాణానికి 2013లో నాటి ప్రభుత్వం రూ 11 కోట్లు నిధులు కూడా మంజూరు చేసింది సదరు భవనం నిర్మాణం పూర్తయి నేటికీ రెండేళ్లు గడిచింది కానీ ఇంతవరకు ప్రభుత్వ పాలకులు ఈ భవనం ప్రారంభంతో పాటుగా పేద ప్రజలకు సిహెచ్సి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా దృష్టి సారించి పరిస్థితి ఏరియా నూతన ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోక నిరుపేదలకు ప్రభుత్వ వైద్య సేవలు అందక అవస్థలు పడుతున్నారు ప్రస్తుతం సిహెచ్సి వైద్య సేవలు శిథిలమైన పాత సిహెచ్ భవనంలో కొనసాగుతున్నాయి అయితే నిరుపేదలు పలు రకాలుగా సర్జరీలకు వైద్య సేవలకు రాగా ఇక్కడ ఈ సమస్యను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కార మార్గానికి చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



**సిహెచ్ సి భవనను వేణు వెంటనే ప్రారంభించాలి 17వ వార్డు యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్**

కల్లూరులో నూతనంగా నిర్మించిన సిహెచ్సి ఆసుపత్రి భవనమును త్వరలో ప్రారంభించాలని ఈ ప్రాంత నిరుపేదలు మెరుగైన వైద్యం అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వైద్యులతో పాటుగా అవసరమైన పరికరాలు కూడా అందుబాటులో తెస్తే పేద ప్రజలకు ఆధునిక వైద్యం అందే అవకాశం ఉందని కోట్ల రూపాయలతో ఆసుపత్రి భవనం నిర్మించిన ఏళ్ల తరబడిగా అలంకార ప్రాయంగా మిగిలిందని కనపర్తి అన్నారు అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తగిన శ్రద్ధ చూపాలని ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేద ప్రజలు ఏరియా ఆసుపత్రి భవనంలో మెరుగైన వైద్య సేవలు కోసం ఎదురుచూపులు చూస్తున్నారని కనపర్తి శ్యామల రాజ్ కుమార్ మీడియాతో అన్నారు.

# హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ ప్రారంభం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 9 :**

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో కిషోర బాలికలకు గర్భాశయ క్యాన్సర్ ను నివారించే హెచ్ పి వి వ్యాక్సిన్ ను కల్లూరు పురపాలక చైర్మన్ దారావత్ మోహన్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి 17వ వార్డు యువ మహిళా కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజకుమార్ ప్రారంభించారు 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు అందరికీ తల్లిదండ్రులు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి టీకాను వేయించాలని గర్భాశయ క్యాన్సర్ నుండి కాపాడుకోవాలని ఆయన అన్నారుకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ పురపాలిక వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి 17 వార్డు యువ మహిళా కౌన్సిలర్ శ్యామల రాజ్ కుమార్ కొర్లగూడెం మాజీ సొసైటీ అధ్యక్షులు కీసర వెంకటేశ్వర రెడ్డి వైద్యులు డాక్టర్ రమేష్ డాక్టర్ నవ్య కాంత్ తాహసిల్దార్ పులి సాంబశివుడు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి సిడిపిఓ నిర్మల జ్యోతి వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు వ్యాపించకుండా దోమల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తా

## :- కౌన్సిలర్ కిన్నెర కృష్ణ



**వైరా రూరల్(సూర్య న్యూస్):-**

వైరా మున్సిపాలిటీ పదవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆ వార్డు కౌన్సిలర్ కిన్నెర కృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా వార్డు లో చతసేకరణ డ్రైనేజీల క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించి పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో దోమల రూపంలో మలేరియా డెంగ్యూ తోపాటు వార్డు ప్రజలకు ఎటువంటి అంటూ వ్యాధులు వ్యాపించకుండా దోమల నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పారిశుద్ధ్య పనులను ప్రత్యేకంగా దగ్గర నుండి పర్యవేక్షించారు.

# అప్పాయిగూడెం గ్రామపంచాయతీలో ప్రజాపాలన

## - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలు..
### అభివృద్ధి కార్యక్రమాలు..







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి మార్చి 9 ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం సింగరేణి మండలం,అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ పారిశుధ్య కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.పలుగు పారా పట్టి సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధర్యంగా నిలిచారు. రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీని మంచి అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ సెక్రెటరీ కృష్ణవేణి,వార్డు సభ్యులు అజ్మీర మమత, వాంకుడోత్ రమేష్, వైద్యాధికారి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండల రెవెన్యూ తాసిల్దార్ అధికారికి వినతి పత్రం

## – విశ్వనాథపల్లి సర్పంచ్ సింగరేణి తాసిల్దార్‌కు భూమి విషయమై అందజేస్తున్న వినతిపత్రం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి9ఉ విశ్వనాధపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రాజు వ్రాసుకుని విన్నపములు..విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెవెన్యూలోని భూమి సర్వే నెంబర్ 360 లో స్కూల్ బిల్డింగు మరియు రెవెన్యూ డొంకా పల్లె ప్రకృతి వనం పట్టా పాస్ బుక్ జారీచేసిన దానిని రద్దు చేయుట గురిచి.1970 సంవత్సరం లో అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు గారు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న సమయంలో నిర్మించినటువంటి పాఠశాల భావన సముదాయం నకు' ప్రారంభోత్సవం చేశారు. అప్పటికే ఇదే సర్వే నెంబర్లు ఇల్లందు కారేపల్లి విశ్వనాధపల్లి పాత లింగాల బూడిదపాడు విలేజ్ ను కలుపుతూ ఖమ్మంకు పోవు రెవన్య డెంకా ఉన్నది సర్వే నెంబర్ 360 పట్టిదారుగా పుచ్చకాయల ఈశ్వరమ్మ గారు పేరున రెవెన్యూ రికార్డులో వచ్చుచున్నది.ఆ తరువాత 30.5.2002న అప్పటి సర్పంచ్ మాలోత్ గుజరి గారి అధ్యక్షత న మరో రెండు అదనపు గదులు మరియు ప్రహారిగోడ నిర్మించుటకు గ్రామ సభ తీర్మానం చేసి నిర్మించడం జరిగునది,మరల 28.2.2008 లో అప్పటి సర్పంచ్ బానోత్ బాల్య అధ్యక్షతన్నగ్రాూా స్కూలు లో మరుగుదొడ్లు పి.ఎస్ లో అదనపు గదులు తీర్మానం చేసి నిర్మాణ పనులు పూర్తి చేశారు,ఈ మొత్తం స్థలము సుమారుగా ఒక ఎకరములలో నిర్మించనైనది.ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పల్లె ప్రకృతి వనం కొరకు సుమారు 20 కుంటల భూమిలో మొక్కలు పెంచారు. మొత్తం



కలిసి 2.20 కుంటల భూమి కలదు.ఇట్టి నెంబర్లో ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రెళ్ళ సత్యనారాయణ నివాసం ఇల్లందు అనే వ్యక్తికి మొత్తము నెంబరు భూమిని సదరు వ్యక్తికి పట్టాదారు పాసు బుక్కు జారీ చేశారు.రోడ్డు, స్కూలు, ప్రకృతి వనం సంబంధించిన 2.20 కుంటల భూమిని మినహాయించకుండా పాస్ బుక్ ఇచ్చారు అలాగే 361 సర్వే నెంబర్లు వాటర్ ట్యాంక్ మిషన్ భగీరధ ట్యాంక్ నిర్మించారు ఈ భూమి కి కూడా సదరు వ్యక్తికి పాస్ బుక్ మంజూరు అయినది. ఈ రెండు నెంబర్లలో సుమారు 3.00 భూమి కి రైతుబంధు,రైతు భరోసా పొందుతున్నాడు కావున,ఇట్టి దానిపై ఈ 3.00 భూమి భూమిని పాసుబుక్కులో తొలగించి రికార్డులలో స్కూలు,రోడ్డు,వాటర్ ట్యాంకు,పల్లె ప్రకృతి వనము నకు సంబంధించి సర్వే చేసి రెవెన్యూ రికార్డులలో నమోదు చేయగలరని తెలియజేస్తున్నాము

# సింగరేణి మండలానికి చెందిన వెంకీ నాయక్ గ్రామానికి వ్యక్తికి కృత్రిమ కాలుకి చేయూత

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 9ఉ సింగరేణి మండలంలోని వెంకటి గ్రామానికి చెందిన ఆంగోత్ కుమార్ గతంలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేర్లలో తల తన కాలును పోగొట్టుకున్న సందర్భంలో ఎంతో ఇబ్బందులు పడుతున్నది చూసిన వైరా ఎస్సై కారేపల్లి మండలం గిద్దెవారి గూడెం కు చెందిన అంగోత్ కుమార్ కారు డ్రైవర్ గా పనిచేస్తూ గత మూడేండ్ల క్రీతం చీమలపాడు సిలిండర్ ప్రమాదములో కాలును కోల్పోగా ప్రభుత్వం నిమ్స్ లో అదునాతన కృత్రిమ కాలు ను అందించగా అది ఇటీవల సిలికాన్ లైనర్ మారమ్మత్తులు అవసరమాయ్యి పనిచేయకుండా పోవడముతో కాలు కదపలేక గత రెండు నెలలుగా డ్రైవింగ్ చేయకుండా ఇంటివద్దనే ఉంటున్నాడు.. తన కృత్రిమ కాలు మరమ్మాత్తులకు 25 వేలు ఖర్చొతుందని వైరా ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి తీసుకురావడం తో తన మిత్రుడు బోనకల్ కు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి వంశీ సహకారం తో తెప్పించి ఏర్పాటు చేయించడాముతో కుమార్ డ్రైవింగ్ చేసుకొని కుటుంబాన్ని పోషించు




కోవడానికి ఇబ్బంది తొలిగింది. ఈరోజు కుమార్ ఉఎఊ కు వచ్చి తన కాలు కు మారమ్మతులకు ఆర్థిక సహకారమందించిన సహకరించిన వీరికి కుటుంబముతో వచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

# కొండకొడిమలో ముమ్మురంగా పారిశుద్ధ్య పనులు

## – పర్యవేక్షించిన సర్పంచ్ జెర్రిపోతుల వినోద్ కుమార్

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో మండల పరిధిలోని కొండకుడిమ గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మురంగా నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీల్లో ఉన్న మురుగును తొలగించి శుభ్రం చేశారు. దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. రహదారి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి ట్రాక్టర్ సహాయంతో దూర ప్రాంతానికి తొలగించారు.పారిశుద్ధ్య పనులను గ్రామ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు.




# అంగన్వాడి పాఠశాలలో... చిలకా చిన్న కోటయ్యకు ఘన సన్మానం..

**వైరా మార్చి 9(సూర్య న్యూస్ ):–**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు లోని అంగన్వాడీ కేంద్రాల్లో.. ఆయా పాఠశాలల టీచర్లు గోపమ్మ శారద ల ఆధ్వర్యంలో.. నూతనంగా 8 వ వార్డులో కౌన్సిలర్ గా ఎన్నికైన చిలకా చిన్నకోట య్యను వేర్వేరుగా సన్మానం చేశారు.. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు... అనంతరం పాఠశాల కు సంబంధించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు... చిన్నారులకు అందించే ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు... అవసరమైన విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో ఏలియా, గద్వాల రవీందర్ తోటపల్లి అనిల్ గార్లపాటి ప్రవీణ్,కుమారి సీనమ్మ,, నాగూర్ బి,, సైదా అంగన్వాడీ టీచర్లు గోపమ్మ శారద సిబ్బంది నాగలక్ష్మి, ఆశా వర్కర్ హిమాంబి నామ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు..

# కరెంటు వేయిగా సింగరేణి మండలంలో పనిచేసిన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పదోన్నతిపై మహబూబాబాద్ కు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 9ఉసింగరేణి మండలంలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా నిర్వహిస్తున్న వేమిరెడ్డి. సింగరేణి మండ లంలో ఎంతో మంచి పను లు చేసి ఆయన పేరు సంపాదించుకున్నారు. ఇలాంటి వ్యక్తులు మన తెలంగాణలో తయారు కావాలని ప్రజల యొక్క ఆకాంక్ష. సుధాకర్ రెడ్డి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డిపిఈ గా పదోన్నతి పై మహబూ బాబాద్ లో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీ అజ్మీరా వీర లాల్ గారు మరియు మహబూబాబాద్ ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ కోటేశ్వరరావు గారు మరియు ఏ డి ఈ ఎస్ పి ఎం శ్రీ భీమ్ సింగ్ గారు అదేవిధంగా ఖమ్మం జిల్లా తెలంగాణ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ గొల్లపూడి నాగమల్లేశ్వరరావు, టిపిడిఏ ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు శ్రీ చెల్లా రగోతం రెడ్డి గారు మరియు అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వైరా రూరల్(సూర్య న్యూస్):–**

మండల కేంద్రంలోని సబ్ స్టేషన్,సోమవరం ఫీడర్లు మరమ్మతులు పనుల దృష్ట్యా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ పాలేటి వెంకట సాయికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. రూరల్ గ్రామాల్లో సోమవరం,తాటిపూడి,కొస్తాలజింకలగూడం,రెబ్బవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగ దారులు గుర్తించి సహకరించాలని కోరారు.

# భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలి

**-మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-

భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పేరు లాగుతూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉంది. కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవు. 1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం ఈ భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ



ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.ఏ నాయకుడినైనా, ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వరరావు,పై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమే. భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో, కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నిజం ఒక్కటే. వెలుగుమట్ల భూదాన్ భూమి 31.07 ఎకరాలే.అది రికార్డుల్లో స్పష్టంగా ఉంది.అందుకే వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు కోరారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-



మండలంలోని పినపాక పట్టిన గర్, బూర్గంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ పరీక్షలకు సిద్ధమవుతున్న 108 మంది విద్యార్థిని విద్యార్థులకు మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్సిల్, కంబాక్సులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదర్ ఎన్జీవో నిర్వాహకులు మాగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులు పట్టుదలతో ఉత్తీర్ణత సాధించేందుకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణ పేదల ఉపాధిని దెబ్బతీసే వీబిజీ రామ్ జీ పథకాన్ని వ్యతిరేకించండి

**-ఉపాధి హామీ కార్మికులతో మమేకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

వైరాసూర్య ఆర్సీ :--

వైరా మండలం స్నానాలలక్ష్మీపురం గ్రామ ఉపాధిహామీ కార్మికులతో కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకొని వారికి పండ్లు పంచినారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ,యు పి ఏ ప్రభుత్వ హయాంలో సోనియా గాంధీ సూచనతో మన్మోహన్ సింగ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపకల్పన చేశారని వ పథకం వలన వలస కార్మికులకు,గ్రామీణ, పట్టణ పేదలకు వరంగా ఉన్నదన్నారు.అటువంటి ఉపాధి హామీ పథకాన్ని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గం, ప్రజల,మహిళల సమస్యలు మరింతగా పెరిగాయని అంతేగాక కార్మికుల హక్కులపై దాడికి పూనుకొని కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లగా మార్చి హక్కులను హరించి వేసిందని వ్యవసాయరంగం, పారిశ్రామికరంగం,అసంఘటితరంగం,సంఘటిత రంగాల్లో దాదాపు 50 శాతం మంది పనిచేస్తున్నారని,ఇటువంటి చట్టాన్ని రద్దు చేయడమంటే ప్రజల ప్రాథమిక హక్కులపై దాడి చేయడమేనని, మోడీ (బి జె పి) ప్రభుత్వం 2025 డిసెంబర్ లో తెచ్చిన వీ బి జీ రామ్ జీ పథకం ద్వారా 125 రోజులు పని కల్పిస్తున్నామని తెగచెప్పుకుంటున్నదని, అదే సమయంలో వ్యవసాయ సీజన్లో 60 రోజులు మినహాయించడం వలన ఆసమయంలో కార్మికులకు డిమాండ్ తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన స్థితి ఏర్పడుతుందని ఈ పథకం ద్వారాపనికల్పించమని డిమాండ్ చేసే హక్కు హరించబడుతుందని అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం మోపడం ప్రస్తుతం





ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు శాసనసభ సభ్యుల సహకారంతో ప్రజాపాలన గావిస్తూ అనేక అభివృద్ధి పనులను చేపడుతున్న తరుణంలో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి భారమని అన్నారు. అదే విధంగా మోడీ (బీ జె పి) ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బి జి రామ్ జీ పథకాన్ని వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్దన్,స్నానాలక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు, మల్లు రామకృష్ణ,రత్నాకర్ తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**

కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-



ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో అగ్రగామి శ్రీ చైతన్య

సూర్య ప్రతినిధి, ఖమ్మం



ఐ యన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతుల వితరణ సోమవారం చేశారు.గత జనవరి నెలలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు స్థానిక మమతా రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. 9వ తరగతికి చెందిన శ్రీయాస్ రాజ్, 8వ తరగతి చెందిన బాలు శ్రీ సాయి శౌరి మరియు కామిశెట్టి వైభవ్, 6వ తరగతికి చెందిన అన్వేష్, 5వ తరగతి చెందిన షేక్ ఫర్హాన్, 3వ తరగతి చెందిన జీవన లక్ష్మి విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్టాప్ లను గెలుచుకున్నారు. మిగిలిన 16 మంది విద్యార్థులు ట్యాబ్ లను దక్కించుకున్నారు. చాలామంది కన్సోలేషన్ బహుమతులుగా స్మార్ట్ వాచీలు, క్యాలిక్యులేటర్లు, గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అభినందిస్తూ తమ పాఠశాలలో పోటీ పరీక్షలలో గెలుపొందే విధంగా కార్యచరణ రూపొందించడం దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించడం వలన ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించగలిగామన్నారు. విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ పోటీ పరీక్షలకి తర్ఫీదు ఇస్తున్నటువంటి ఉపాధ్యాయులని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ ఎల్ యన్ శర్మ, నివేదిత, అర్జున్, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె. వి. ఆర్. ఇన్చార్జ్ హరినాద్ రెడ్డి, ఏం. ఎస్. యన్., ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురైన విద్యార్థినిలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-



మణుగూరు మండలంలోని మహాత్మా జ్యోతి పూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినీలు అస్వస్థతకు గురై న విషయం తెలుసుకొని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణు గూరులోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రవి కుమార్, అధికారులు, స్థానిక నాయకులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త పిఏసిఎస్ లు లేనట్లేనా? నాబార్డ్ నిబంధనలతో చిక్కులు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో నూతన ప్రాథమిక సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ఏర్పాటుపై సందిగ్ధం నెలకొంది. నాబార్డ్ ప్రామాణికాలు ఆటంకంగా మారాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఏసిఎస్ లు) గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు అందించే ప్రధాన కేంద్రాలు. ఈ సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, రైతులకు అవసరమైన సేవలందిస్తాయి. వీటికి సంబంధించిన ఉమ్మడి జిల్లాల్లో 58 కొత్త సంఘాలకు ప్రతిపాదనలు రాష్ట్రానికి పంపితే 4-5 సొసైటీల ఏర్పాటుకు మాత్రమే అవకాశాలు కనిపిస్తున్నాయి. నూతన సహకార సంఘాల ఏర్పాటు మూడడుగులు ముందుకు, ఆరుఅడుగులు వెనక్కి అన్నచందంగా మారింది. రైతుల ప్రయోజనాలను, పరపతిని దృష్టిలో పెట్టుకుని పెద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు విభజించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి, ఈ మేరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లాల సహకార అధికారులను ఆదేశించింది. ఈ మేరకు సహకార ఉన్నతాధికారులు జిల్లాల్లో పెద్ద సంఘాలను గుర్తించి... వాటిని ఒకటి నుండి మూడు సంఘాల వరకు విభజించాలని 2025 జనవరిలో ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 906 సహకార సంఘాలు ఉన్నాయి, మరో 845 నూతన సంఘాల ఏర్పాటు కు అన్ని జిల్లాల నుంచి ప్రతిపాదనలు అందాయి. అయితే సహకార బ్యాంకు,సహకార సంఘాలకు వెన్నుదన్నుగా ఉండే నాబార్డ్ (నేషనల్అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ బ్యాంకు) నూతన సంఘాల ప్రతిపాదనలను పరిశీలించి, ఏర్పాటు గత అర్హతలపై అధ్యయనం చేసింది. సంఘాల వ్యాపారం, ఆదాయం, ఉద్యోగాల వేతనాలు, వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకొని కొత్త సంఘాల ఏర్పాటు కంటే ప్రస్తుతం ఉన్న సంఘాలను బలోపేతం చేయడమే మేలని స్పష్టం చేసింది. నాబార్డ్ సూచించిన అర్హతల ఆధారంగా రాష్ట్రంలో 12 నూతన సంఘాల ఏర్పాటుకు మాత్రమే అవకాశం ఉంది.

**"భారీగా ప్రతిపాదనలు"**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు మహ బూబానగర్ జిల్లాలోని గార్ల, బయ్యారం, ములుగు జిల్లాల్లోని వాజేడు, వెంకటాపురం మండలాలలో సహకార సంఘా లు ఉన్నాయి. మొత్తంగా 101 సహకార సంఘాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో కొనసాగుతున్నాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లాల్లో 76, భద్రాద్రి జిల్లాల్లో 21, బయ్యారం, గార్ల, వాజేడు, వెంకటాపు రంలో నాలుగు పీఏసీఎస్లు ఉన్నాయి. అయితే ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని నూతన మండలాల్లో కొత్తగా, పెద్ద సహకార సంఘాలను గుర్తించి 58 పీఏసీఎస్లు ఏర్పాటు చేయాలని రెండు జిల్లాల సహకార శాఖలు నిర్ణయించాయి.ఖమ్మం జిల్లాల్లో 39, భద్రాద్రి జిల్లాల్లో 19 సంఘాల ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నట్లు సహకార శాఖ అధికారులు ప్రతిపాదించారు.ఎక్కడెక్కడ అంటే..ఖమ్మం జిల్లాలో వి వి పాలేం సొసైటీ నుంచి అల్లీపురం, వేపకుంట్ల, మంచుకొండ సొసైటీ నుంచి ఈర్లపూడి, టేకులపల్లి పీఏసీఎస్ నుంచి గువ్వల గూడెం, మద్దులపల్లి. ఏదులాపురం సొసైటీ నుంచి గొళ్ళపాడు ఎం. వెంకటాయపాలెం, తల్లంపాడు, కల్లోరిగుడెం సొసైటీ నుంచి పెరికసింగారం, పాలేరు, నేలకొండపల్లి నుంచి అప్పల నరసింహపురం తిరుమలాయపాలెం నుంచి పిండిప్రోలు జల్లేపల్లి, బీరోలు నుంచి నుంచి కాకరవాయి, సుబ్లేడు సొసైటీలను కొత్తగా ఏర్పాటుయాలని ప్రతిపాదించారు. అలాగే చింతకాని పీఏసీఎస్ నుంచి పందిళ్ళపల్లి, నాగిలిగొండ, నాగులవంచ నుంచి పాతర్లపాడు ముదిగొండ నుంచి బాణాపురం, వనంవారి కృష్ణాపురం మధిర నుంచి సిరిపురం మడుపల్లి. కాకరపల్లి నుంచి బుగ్గపాడు, కల్లూరు నుంచి ముచ్చవరం, చెన్నూరు నుంచి చంద్రువట్ల, తల్లాడ నుంచి భీళ్ళుపాడు, కారాయిగూడెం నుంచి కుప్పెనకుంట్ల, పెనుబల్లి నుంచి లంకపల్లి, టేకుల పల్లి నుంచి పేరూరు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలో పేర్కొ న్నారు. అంతేకాక కేజీ మల్లెల నుంచి నుంచి అడసర్లపాడు, గార్లొడ్డు నుంచి నాచారం, తిమ్మారావుపేట, కారేపల్లి నుంచి కోమట గూడెం, గోవపరం నుంచి గన్నవరం, గరికపాడు నుంచి విప్పలమడక, కామేపల్లి నుంచి కొత్త లింగాలను నూతన సంఘాలుగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇక భద్రాద్రి జిల్లాలో




జూలూరుపాడు నుంచి పడమటి నర్సాపురం, గుంపెన నుంచి అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ. దమ్మపేట నుంచి నాచారం, గండుగులపల్లి, ములకలపల్లి నుంచి జగన్నాథపురం, పోగళ్లపల్లి, పూసుగూడెం, ఆశ్వాపురం నుంచి మిట్టగూడెం, గుండాల నుంచి ఆళ్లపల్లి, బూర్గంపాడు నుంచి మోరంపల్లి బంజర, పినపాక నుంచి కరకగూడెం, దుమ్ముగూడెం నుంచి నర్సాపురం, బేతంపూడి నుంచి బోడు, కోయగూడెం, బొమ్మనపల్లి, పాల్వంచ నుంచి యానంబైలు, కొత్తగూడెం నుంచి లక్ష్మీదే వి పల్లి, సుజాతనగర్ లో నూతన సహకార సంఘా లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలో పొందుపరిచారు.కానీ నాబార్డు నిర్దేశించిన సంఘాల వ్యాపారం ఆదాయం, ఉద్యోగుల సిబ్బంది వేతనాలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటే ఖమ్మం జిల్లాలో ఒక్క సహకార సంఘం (టేకులపల్లి నుంచి గువ్వలగూడెం), భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగైదు ఏర్పాట అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో కొత్త సంఘాలు ఏర్పాటు అయితే తమకు సొసైటీ చైర్మన్, డైరెక్టర్ల పదవులు దక్కుతాయని గంపెడ ఆశలు పెట్టుకున్న అనేక మంది రాజకీయ నాయకులకు ఇది అశని పాతంలా తయారైంది. దీనిపై ప్రభుత్వం తక్షణం దృష్టి సారించి నాబార్డు అధికారులతో చర్చించి, సంప్రదింపులు జరిపి కొన్ని మినహాయింపులు, సడలింపులు తీసుకుంటే కొత్త సహకార సంఘాలు మనుగడలోకి వచ్చి , రైతులకు మరింత సేవలు అంది,ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్ట్..

# మహిళలకు, ఆడపిల్లలకు సమాన హక్కులు స్త్రీ హింస లేని నవ సమాజాన్ని నిర్మిద్దాం

**-సి డబ్ల్యూసి చైర్ పర్సన్ భారత రాణి**

**-ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

మహిళలు ఆడపిల్లలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు లభించేలా స్త్రీ హింసకు తావులేని నవ సమాజాన్ని నిర్మించడానికి మనమందరం పాటుపడాలని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గుంటుపల్లి భారత రాణి పిలుపునిచ్చారు. ఎయిడ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్ ఎన్ఎస్ఎస్ క్యాంపు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో సమాన అవకాశాలను పొందాలంటే ఒక్క విద్య ద్వారానే అది లభిస్తుందని అన్నారు. నవభారత నిర్మాణంలో మహిళలు, ఆడపిల్లలు కీలక పాత్ర పోషించబోతున్నారని, వారు అన్ని రంగాల్లో రాణిస్తూ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. సమయపాలన, స్వీయ క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి భారతా వనికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. మరో అతిథి వీరభద్రమ్మ అర్బన్ సిడిపిఒ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా వివిధ రకాల పథకాలతో బాలల మహిళల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. కౌమార దశలో ప్రేమ, ఆకర్షణలకు లోను కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతర సాధన చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆత్మగౌరవంతో జీవించేలా కళాశాల స్థాయి నుంచి వ్యక్తిత్వ నిర్మాణం జరగాలని సూచించారు. భరోసా ఎస్సై షాహినా మాట్లాడుతూ, 16 నుంచి 24 సంవత్సరాల వయసులోని మన భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని, మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగు ణంగా మనల్ని మనం ఆత్మ పరిశీలన చేసుకుని జీవితంలో స్థిరపడేలా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాలను వివాహానికి ముందే చదువుకు తగిన అర్హత కలిగిన ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. తద్వారా గృహహింస, స్త్రీ హింస ను అరికట్ట వచ్చని సూచించారు. ఎయిడ్ సేవా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ, లింగ సమానత్వం అనేది ఇంటి నుంచి ప్రారంభం కావాలని అన్నారు బాలబాలికలను సమానంగా చూడడం సమాన విద్యా అవకాశాలను కల్పించడం ఆడపిల్లలకు ఇష్టమైన రంగంలో ఎదిగేలా ప్రోత్సహించడం ద్వారా స్త్రీ సాధికారిక సాధ్యమవుతుందని అభిప్రాయ పడ్డారు. తమ సంస్థ ద్వారా బాలలు మహిళల యొక్క సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సంవత్సరం మహిళలు మరియు బాలికల హక్కులు న్యాయం కొరకై చర్య అను నినాదంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ... జిల్లా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యువతులు సామాజిక మాధ్యమాలు సెల్ ఫోన్, ఇంటర్నెట్ అంటూ కాలయాపన చేయకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని కెరియర్ కు ఎటువంటి ఒడిదొడుకులు లేకుండా సాఫీగా జీవితంలో స్థిరపడే విధంగా వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురా వాలని, సమ సమాజ స్థాపనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం హాస్టల్స్ లో అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్వహించే వసతి గృహాల్లో చదివిన విద్యార్థులు మంచి వ్యక్తిత్వ నిర్మాణంతో విజయం సాధించాలని ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. విదేశీ ఉన్నత విద్యకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహ కాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా అతిథులందరినీ శాలువా, బొకేలతో సత్కరించారు ప్రత్యేకంగా హాస్టల్ నందు వంట చేస్తున్న మహిళలను కూడా శాలువా బొకేలతో అతిథులందరి చేతులమీదగా సత్కరించడం జరిగింది. అనంతరం యువతులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగి ంది. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సేవా సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు, కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వాణి హరి ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, వార్డెన్ సిహెచ్.నాగమణి, టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర , మిత్ర, ఏఎన్ఎం సౌజన్య మరియు హాస్టల్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఖమ్మం డివిజన్ సహాయ సంక్షేమ అధికారి రవూఫ్**





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వం అందించే పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రు లకు వసతి గృహానికి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఖమ్మం డివిజన్ సహాయ సంక్షేమ అధికారి అబ్దుల్ రవూఫ్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గృహము (ఏ) ఖమ్మం నందు హాస్టల్ యాన్యువల్ డే కార్యక్రమం వసతి గృహ సంక్షేమ అధికారి ఎడ్ల మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం డివిజన్ ఎ ఎస్ సి డి ఓ ఎండి అబ్దుల్ రవూఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలను కార్పొరేట్ కళాశాలకు ధీటుగా సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సర్వోన్నత అభివృద్ధికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం,అందిస్తున్నారని విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి మెట్టు వీరయ్య ఇందిరానగర్ హైస్కూల్ హెచ్ ఎం స్నేహలత , నేలకొండపల్లి కాలేజీ బాయ్స్ హాస్టల్ హెచ్ డబ్ల్యూ ఓ నరేందర్ రెడ్డి , తిరుమలాయపాలెం హెచ్ డబ్ల్యూ ఓ నరేష్ , ఖమ్మం ఆనంద నిలయం బాలుర వసతి గృహ హెచ్ డబ్ల్యూ ఓ నెల్లూరి రమేష్ , వసతి గృహ విద్యార్థులు తల్లిదండ్రులు వసతి గృహ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# 11వ వార్డులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలవుతుందా?

-వైరా మధిర ప్రధాన రహదారి ప్రక్కన పేరుకుపోయిన చెత్త
-దుర్గంధంతో ముక్కు మూసుకుని వెళుతున్న వాహనదారులు
-పట్టించుకోని సంబంధిత అధికారులు

వైరా రూరల్(సూర్య న్యూస్):- స్థానిక మున్సిపాలిటీ పరిధి 11 వ వార్డులో పేరుకుపోయిన చెత్త కంపు కొడుతోంది. వార్డు నుంచి వచ్చే మొత్తం చెత్తను వైరా మధిర రహదారి పక్కన పారబోస్తున్నారు. కుళ్ళిన ఈ చెత్త అటుగా వెళితే కంపు కొడుతోంది. రోడ్డు పక్కనే చెత్తనంతా వేసి డంపింగ్ యార్డ్ లా తయారు చేశారని పలువురు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా మున్సిపల్ అధికా రులు వార్డు ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమ య్యారనే విమర్శలు కూడా వెలువెత్తుతున్నాయి. గంటకు వందల సంఖ్య లో వాహనాలు వెళుతుండగా ప్రతి వాహనదారులు ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితులు నెలకొన్నాయి.ఓ ప్రక్క తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపాలిటీల అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పేరుతో మంచి



కార్యక్రమం చేపట్టి మున్సిపా లిటీలను సుందరీకరణ చేస్తుంటే వైరా 11వ వార్డు మాత్రం పల్లె కంటే అధ్వానంగా తయారైందని అటుగా వెళుతున్న ప్రతి వాహనదారుడు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్థానిక మున్సిపాలిటీ పరిధి 11 వార్డులో వైరా మధిర ప్రధాన రహదారి ప్రక్కన పేరుకుపోయి కుళ్ళిన చెత్తను తొలగించి పర్యావరణ కాలుష్యం ఏర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి

- సర్పంచ్ గుగులోతు రమాదేవి.



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ మన గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ప్రతి ఒక్కరూ సహకరించాలని రికితుండ సర్పంచ్ గుగులోతు రమాదేవి అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రత, తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో గతంలో తడి పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేశామని, ప్రజలు ఆ డబ్బాలలో చెత్తను వేరువేరుగా వేయాలని, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేసి మొక్కలకు ఎరువుగా ఉపయోగించవచ్చని, పొడి చెత్త తో రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా ఉపయోగించవచ్చని అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి సరఫరా పైపుల రిపేర్లు, సైడ్ డ్రైనేజీల శుభ్రత జరిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, గుగులోతు రమాదేవి. ఉప సర్పంచ్ పి సాంబయ్య కార్యదర్శి. ఎండి ఫజల్.వార్డు సభ్యులు గ్రామ పెద్దలుసిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన- పూర్వ విద్యార్థులు

- ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు

వైరా రూరల్(సూర్య న్యూస్):- మండల పరిధిలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు(2000–2001)బ్యాచ్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు చేతుల మీదుగా పరీక్షలు కు అవసరమైన సామాగ్రి(ప్యాడ్లు,పెన్నులు, స్కేళ్ళు,పెన్సిళ్లు,) ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గద్దల నరసింహారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పాఠశాల పూర్వ విద్యార్థులు మీకు ఈ సామాగ్రి అందించారని,ప్రతి ఒక్కరు మంచిగా చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వై. ఇమ్మానియేల్,పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్,కాకాని శ్రీవాణి,ఇరు పార్శ్వపు రవికుమార్, పాఠశాల టీచర్లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# పారిశుధ్య కార్మికుడిగా ఎంపీడీవో సక్రియ నాయక్



వైరారూరల్(సూర్య న్యూస్):- మండల అభివృద్ధి అది . కారే పారిశుద్ధ్య కార్మికు డిగా మారి పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.సోమవారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మన్నెం హనుమంతరావు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించుటకు వచ్చిన మండల ఎంపీడీవో సక్రియ నాయక్ సర్పంచ్ కార్యదర్శి పంచాయతీ సిబ్బందితో సహా పారిశుద్ధ్య పనిలో నిమగ్నమై ఉండగా వారిని చూసి ఆయన కూడా వారితో పాటు పారచేత పట్టుకుని కార్మికులతో కలిసి పారిశుద్ధ్య పనిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనాలని అప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు.కార్మికులతో కలిసి పారిశుద్ధ్య పనులు చేస్తున్న ఎంపీడీవో ఫోటోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారాయి.

# మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10000 వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలి

- ఏ ఐ టి యు సీ ,- సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కు అందజేత

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్నం భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. 10000 వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి, 2026 బడ్జెట్లో నిధులు కేటాయించి అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ కే. శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు తాళ్లూరు లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెపొంగు మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, మెనూ చార్జీలు పెంచాలని భోజన కార్మికులకు ఈఎస్ఐ.పిఎఫ్. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో



మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రాకేమున్నేసా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహాదేవ లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు జక్కంపూడి వెంకటలక్ష్మి, సీతమ్మ, పూచి రమణ, వెంకటమ్మ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలి



వైరా రూరల్(సూర్య న్యూస్):- వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సోమవారం కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు సోమవారం గ్రామంలోని పిహెచ్సిలో ఉన్న మహిళ ఉద్యోగులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కౌన్సిలర్ వెంకటేశ్వరరావు ,మాజీ కౌన్సిలర్ పవిత్ర కుమారి మహిళా వైద్య సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం కౌన్సిలర్ వెంకటేశ్వర్లరావు వైద్య సిబ్బందిని శాలువా కప్పి ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా దొంతేబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళా ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి, వైద్య సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివి కరోనా సమయంలో మహిళా ఉద్యోగులు ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని అలాంటి మహిళ వైద్య సిబ్బందిని సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకృష్ణ పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# గిరిజనుల దాహార్తి తీరేది ఎన్నడో!!

**-అడవి రామవరం గ్రామంలో తీవ్ర తాగునీటి కష్టాలు**
**-తరచూ మరమ్మత్తులకు గురవుతున్న నీటి బోరింగ్**





ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-దశాబ్దాలు మారుతున్న ఆదివాసి గిరిజనుల దాహార్తి తీరేది ఎన్నడో! అభివృద్ధికి ఆమడ దూరంలో అడవి తల్లిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న అల్లపల్లి మండలంలోని అడవి రామవరం 35 కుటుంబాల గ్రామాల ప్రజలకు దాహార్తి నీటి సౌకర్యం లేక తరచు మరమ్మత్తులకు గురవుతున్నది. నీటి బోరింగ్ పంపు ద్వారా అటువైపు పాఠశాల విద్యార్థులకు గొత్తి కోయ గిరిజనులకు పశువులకు, గ్రామాల ప్రజలు బట్టలు ఉతుక్కోవాలన్న ఇదే నీటి సౌకర్యం దిక్కు అవుతుంది. వేసవి కాలం కావడంతో రోజు రోజుకు ఎండ ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ తీవ్ర తాగు నీటి సమస్య ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడి గ్రామ ప్రజలు అభివృద్ధికి దూరంగా అనాగరికులుగా బ్రతుకును వెళ్లదీస్తున్నారు. సుమారు 15-20 సంవత్సరాల క్రితమే అరణ్యానికి చేరువయ్యారు. అడవి తల్లి పై మక్కువతో జీవనం గడుపుతున్నామని తాగునీటి దాహార్తి నీటి సౌకర్యం లేక గ్రామ ప్రజలు, చతిస్గఢ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఆదివాసీల జీవన పరిస్థితులు మానవ సమాజాన్ని కన్నీటిని పెట్టించే విధంగా వారి జీవనం అంధకారంలోకి వెళ్లిపోయింది. వెలుగులో జీవించలేని ఆదివాసులు చీకటికే వాళ్ళ జీవితాలను అంకితం చేస్తూ పిల్లాపాపలతో బ్రతకడం అలవాటుగా మారిపోయింది. ఇప్పటికైనా ఇటువైపు ఏ అధికారి ప్రజా ప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని, నూతన పాలకవర్గం సర్పంచులు గెలిచినప్పటికీ అడవి రామవరం చిన్న గ్రామపంచాయతీ కావడంతో నిధులు లేక అభివృద్ధి శూన్యంగా మారిపోయింది. గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటి సౌకర్యం అందించాలని మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకులు కట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇప్పటివరకు మా గ్రామానికి చుక్క మిషన్ భగీరథ నీరు రావడంలేదని గ్రామస్తుల ఆవేదన... కొన్ని కుటుంబాలకు మాత్రమే నల్ల కలెక్షన్లు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇకనైనా వేసవికాలం నేపథ్యంలో తాగునీటి సౌకర్యం నూతన బోరింగ్, కానీ ఇంటింటికి మిషన్ భగీరథ నీరు సౌకర్యం కల్పించేలా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇకనైనా తాగునీటి సమస్య పై దృష్టి పెట్టి సమస్య పరిష్కారం చేస్తారని ముక్తకంఠంతో గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**-గ్రామ సర్పంచ్ పాయం సూర్యకాంతం**

అడవి రామవరం గ్రామపంచాయతీలో తీవ్ర తాగునీటి సమస్య ఏర్పడిందని సర్పంచు పాయం సూర్యకాంతం తెలిపారు. గ్రామంలో ఇప్పటివరకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందుబాటులో లేకపోవడంతో తరచూ మరమ్మత్తులకు గురవుతున్న నీటి బోరింగు పంపు ద్వారా 35 కుటుంబాలు ఆధారపడుతున్నామని వేసవికాలం నేపథ్యంలో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఇకనైనా ఇంటింటికి మిషన్ భగీరథ నీటి సరఫరా కల్పించాలని కోరారు.

# మణుగూరులో...విద్యార్థినిల పట్ల అశ్రద్ధ

**-ఫుడ్ పాయిజన్..నలుగురు విద్యార్థులకు అస్వస్థత**
**-ఆహార భద్రతపై హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం**
**-చర్యలు చేపట్టాలని అక్షర మహిళా మండలి డిమాండ్**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు పట్టణంలోని బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో ఆదివారం రాత్రి భోజనం తిన్న తర్వాత విద్యార్థినీలు తీవ్ర అస్వస్థకు గురైయ్యారు. అస్వస్థతకు గురైన విద్యార్థినీలను వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.కనీస ఆహార నియమ నిబంధనలు పాటించక పోవడం వల్ల హాస్టల్లో చేసిన కలుషిత ఆహారం వలన విద్యార్థులకు వాంతులు విరోచనాలు అయ్యాయని యాజమాన్యం దీనికి పూర్తి బాధ్యత వహించాలని రేణుక అక్షరం మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు.నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవడం తో.ఆదివారం పిల్లలకు అందించిన నాసిరకపు మటన్ వల్లనే సుమారు 24 మంది విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని వారిలో నలుగురు మాత్రశీ అస్వస్థతకు గురయ్యారు. వీరిని వెంటనే మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేవలం రెసిడెన్షియల్ హాస్టల్ లో వండిన మాంసం వల్లనే ఫుడ్ పాయిజన్ అయ్యి ఇరవై మందికి పైగా అస్వస్థతకు గురైతే నలుగురిని ఆస్పత్రిలో చేర్పించి మిగతా విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ ఐన విషయాన్ని దాచిపెట్టి ఇంటి నుండి తెచ్చిన ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ అయ్యిందని బుకాయిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు మాంసాన్ని సప్లై చేసిన కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపట్టాలని సరోజ డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి వెంటనే హాస్పిటల్ ను సందర్శించి అస్వస్థకు గురై విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి గురుంచి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్లో ఆహార భద్రత నియమాలు పాటించాలని విద్యార్థులకు కలుషిత ఆహారం నిల్వ ఉంచిన ఆహారం సరిగ్గా ఉడకని ఆహారం పిల్లలకు పెట్టొద్దని తాజా ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని. మీడియా సమావేశంలో తెలియజేశారు.అనంతరం హాస్పిటల్ లో ప్రథమ చికిత్స పొందుతున్న హాస్టల్ విద్యార్థులకు రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ అందజేశారు. కార్యక్రమంలో గురిజాల వరలక్ష్మి, మరియు రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి ,లక్కింశెట్టి హేమలత, సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానికులు హాస్పిటల్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్- 5,6 దశలలో 55 వ జాతీయ భద్రతా దినోత్సవ ఉత్సవాలు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఈనెల 4 వ తేదీ నుంచి 10 వరకు జరుగుచున్న 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం కేటీపీఎస్ 5, 6 దశలలో చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర రావు ఆధ్వర్యంలో కర్మాగార సేఫ్టీ విభాగం వారు కర్మాగారంలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి కార్మికులకు భద్రత పై అవగాహన కల్పించటం జరిగినది.ఈ సందర్భంగా కార్యక్రమానికి గౌరవ అతిధిగా డిప్యూటీచీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వెంకన్న, ముఖ్య అతిధిగా చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర రావు, విశిష్ట అతిధిగా చీఫ్ ఇంజనీర్ సిఈటిడి పార్వతి హాజరై మాట్లాడారు.కర్మాగారంలోని ప్రతి ఉద్యోగి విధిగా భద్రతా సూత్రలను పాటిస్తూ భద్రతా పరికరాలను ధరించాలని తద్వారా మన సంస్థ, కర్మాగారం, అలాగే కార్మిక, ఉద్యోగుల కుటుంబాలు సుఖ శాంతులతో మనగలుగుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ కమిటీ చైర్మన్, సిఈ ఏడిఎం బి. శివరాం రెడ్డి, ఎస్ఈలు టి సత్యనారాయణ, ధర్మారావు, డి వై.సి.సి.ఏ రామారావు , ఇంచార్జి ఎస్ ఈ లు. సివిల్ వెంకటేశ్వర్లు, సిహెచ్‌పి సునీల్, సేఫ్టీ డిఈ సమ్మయ్య, ఎస్‌పిఎఫ్ ఏసి చంద్రశేఖర్, ఏడిఈలు నాగయ్య, వెంకటేశ్వర్లు, ఫైర్ ఆఫీసర్ వై. శ్రీనివాస్, ఏఈలు మహేష్, నాగరాజు, రజిని, భద్రతా విభాగపు కార్మికులు, ఆర్టిసన్ లు, అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు, భద్రతా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగినది.

## మహిళలు అథ్లెటిక్స్‌లో రాణించాలి

**- డిప్యూటీ మేయర్ లలిత కుమారి**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ శ్రీనివాస్ కాలనీ లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ ఎంపికల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత కుమారి హాజరై ఒలింపిక్ జెండాను ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అథ్లెటిక్స్‌లో పురుషులతో పాటు మహిళలు కూడా చురుకుగా పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుండి సుమారు వందమంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ఎండను కూడా లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయం అని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో సీఎం కప్ సాధించి రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిందని గుర్తుచేసిన ఆమె, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరును దేశవ్యాప్తంగా నిలబెట్టాలని క్రీడాకారులకు సూచించారు.అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్ మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 15వ తేదీన హన్మకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర ఆధ్వర్యంలో పీటీలు ఎర్రయ్య, శ్వేతా నిర్వహించారు.



# ఈనెల 13, 14 తేదీల్లో సిపిఐ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతులు

-ప్రారంభించనున్న రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
-శిక్షణకు తరలిరానున్న మేధావులు, జాతీయ, రాష్ట్ర స్థాయిసిపిఐ నాయకులు
-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ పార్టీ తరపున కార్పొరేటర్లుగా, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లుగా, సర్పంచులుగా, ఉప సర్పంచులుగా నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు రాజకీయ, పరిపాలన అంశాలపై అవగాహన కల్పించేందుకు మార్చి 13, 14 తేదీల్లో పాల్వంచలోని సుగుణ గార్డెన్స్‌లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఘనంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధులుగా సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులు డాక్టర్ కె. నారాయణ, పల్లా వెంకట్ రెడ్డి, కె. రామకృష్ణ, పశ్య పద్మ, సయ్యద్ అజీజ్ పాషా విచ్చేసి ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారని, ప్రజాస్వామ్యం, హక్కులు మరియు స్థానిక సంస్థల బలోపేతంపై ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ ఖాసీం, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, మాడభూషి శ్రీధర్ ప్రసంగిస్తారని వివరించారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించేలా ప్రజా ప్రతినిధులను తీర్చిదిద్దడమే ఈ తరగతుల ప్రధాన ఉద్దేశమని సాబీర్ పాషా వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో సిపిఐ తరుపున పోటీచేసి గెలుపొందిన 310 మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిరుపేదలకు అండగా మనకోసం- మన యూత్ ఫౌండేషన్



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు మనకోసం- మన యూత్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి బాధితులకు అండగా ఉంటున్నారు. మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ బూరుగు గూడెం (రామ్ నగర్) గ్రామానికి చెందిన బాల్ద సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ నిరుపేద కుటుంబానికి అ గ్రామానికి చెందిన మన కోసం- మన యూత్ ఫౌండేషన్ సభ్యులు సోమవారం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని యువత 40 మంది కలిసి ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని, గ్రామంలోని నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడం వారి గొప్పతనం అని, మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల మీదుగా ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించాలి

-సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం నుండి వయా మర్కోడు ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు మండల పరిధిలోని తీగలంచ, ఇప్పనపల్లి, గ్రామం నుంచి రామంజి గూడెం పాతూరు మీదుగా మర్కోడు బస్సు ప్రయాణించాలని ప్రయాణ సౌకర్యాలు, బస్సు స్టాండ్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్నీ దృష్టిలో ఉంచుకొని రామంజిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య కొత్తగూడెం డిపో మేనేజర్, సూపర్డెంట్ ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాల మీదుగా ప్రయాణ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి -జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్




మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలోని విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిఎం దుర్గం రామచందర్ కోరారు. సోమవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో అతిథిగా జిఎం దుర్గం రామచందర్ పాల్గొన్నారు. విశిష్ట అతిధిగా డిజిఎం పర్సనల్ ఎస్.రమేష్ పాఠశాల కరస్పాండెంట్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ..సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు అవసరమైన సకల సౌకర్యాలతో పాటు వైజ్ఞానిక దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించే విధంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నదని పేర్కొన్నారు. సింగరేణి పాఠశాలల్లో విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ప్రతిభచాటుతూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పారు.విజయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువులు కొనసాగిస్తూ 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ గ్రేడ్లు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెందాలని ఆకాంక్షించారు.అలాగే ఈ సంవత్సరం పరీక్షలకు హాజరుకాబోయే విద్యార్థులతో పాటు వచ్చే సంవత్సరం 10వ తరగతిలో ప్రవేశించనున్న విద్యార్థులు కూడా పట్టుదలతో చదువులు కొనసాగించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని, సమాజానికి మరియు దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అతిథులు హాల్ టికెట్లు మరియు పరీక్షా సామగ్రిని అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ ఆర్. కల్యాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గుంపులను మైదాన ప్రాంతాలకు తరలించడం మానుకోవాలి

-భూములకు వేస్తున్న ట్రెంచ్ లు ఆపాలి
- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- వైల్డ్ ఆక్ట్ పేరుతో ఆదివాసి గుంపులను మైదాన ప్రాంతాలకు తరలించాలని ఫారెస్ట్, అధికారుల ఆలోచనలు విరమించుకోవాలని కోరుతూ సాగు భూములకేస్తున్న ట్రెంచ్ లు నిలిపివేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా ఏ ఐ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ అధ్యక్షత వహించగా ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం,రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఇక్కడ ఉన్నటువంటి ఆదివాసీలు జీవనం అడవిలోనే కొనసాగిస్తున్నారని ఏ రోజు ఎవరికి హానిచేయని ఈ అడవికి మూలవాసులైన ఆదివాసీలను అడవుల నుండి గెంటివేయాలని ఫారెస్ట్ అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు కలిసి నోటీసులు ఇచ్చి వాళ్ళని భయభ్రాంతులకు గురి చేస్తూ వారి సాగు చేసుకుంటున్న భూములకు కూడా ట్రెంచ్ లు వేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని వారు అన్నారు.అడవిలో ఉండే మూగ జీవాలే వారితో స్నేహంగా అన్యోన్యంగా ఉంటుంటే నోరున్న మనుషులు వీరితో చెలగాటమాడుతున్నారని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఫారెస్ట్ అధికారులు వీరిని అడవుల నుంచి మైదాన ప్రాంతాలకు తరలించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వారు అన్నారు. భారతదేశ పౌరులైన ఈ ఆదివాసీలు ఎక్కడైనా బ్రతికే అధికారం రాజ్యాంగం వాళ్ళ కల్పించింది కానీ ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వాలు వాటిని ఉల్లంఘన చేసి ఈరోజు వారిని అడవిలో నుంచి వారి సంస్కృతిని దెబ్బతీసి వారి జీవనాన్ని దెబ్బతీసి పట్టణ ప్రాంతాల తరలించాలని ఆలోచనలను విరమించుకోవాలని వారు అన్నారు.ఈ జిల్లాలో చాలామంది గిరిజనేతరుల చేతిలో భూములు ఉన్నాయని వాటికి పట్టా లేవని వాటి జోలికిపోకుండా ఓన్లీ ఇంటిగ్రేటెడ్ పీపుల్ అని ప్రచారం చేస్తు వీరి జోలికి పోతున్నారని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఆదివాసి హక్కుల ప్రకారం రాజ్యాంగం ప్రకారం 1/70 యక్ట్, పిసా యాక్ట్,అటవీ హక్కుల చట్టం ప్రకారం వీళ్ళకి అన్ని రకాల ఆధారాలు ఉన్నప్పటికీ వాళ్ళని మనుషులుగా చూడకుండా వేధింపులకు గురి చేస్తున్నారని వారు అన్నారు.వారి సంస్కృతి యే వారి జీవన ఆధారమే అడవేనని వారు జీవించేది మరణించేది అడవిలోనే అని వారన్నారు.వన్యప్రాణుల సంరక్షణ పేరుతో ఫారెస్ట్ వారు తీసుకువచ్చిన వైల్డ్ యాక్ట్ 20 తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదివాసులకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని,సాగు చేసుకుంటున్న భూములకు వేస్తున్న ఫారెస్ట్ వారి ట్రెంచ్ లు ఆపాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, కల్తీ వెంకటేశ్వర్లు ముసలి సతీష్,ఆల్ ఇండియా ట్రైలర్ ఫోరం నాయకులు సంధ్య, కోట నాగమణి, గణేష్, సురేష్, రాజు,కృష్ణ, ఉంగరావు, జోగారావు, మడమి రమేష్, జోగారావు, బీమా, తదితరులు పాల్గొన్నారు.



## 13వ వార్డు సమస్యలపై జిఎం ను కలిపిన కౌన్సిలర్ దండు సారయ్య



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- 13 వ వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి ఇల్లందు జనరల్ మేనేజర్ కృష్ణయ్యను నూతన కౌన్సిలర్ దండు సారయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. నిర్వాసిత కాలనీలోని మినరల్ వాటర్ ప్లాంట్ విషయం గురించి చర్చించి సత్వరమే వాటర్ ప్లాంట్ పునరుద్ధించాలని, వార్డ్ ప్రజల నీటి అవసరాలు తీర్చాలని జిఎం ను కోరారు. సానుకూలంగా స్పందించిన జిఎం వాటర్ ప్లాంట్ ప్రారంభించి ప్రజల నీటి అవసరాలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఓసి మట్టినీ తోలుకొనుటకు వార్డ్ ప్రజలకు అనుమతి ఇవ్వాలని, కాలనీ ప్రజలకు నీటికి ఇబ్బంది పడకుండా ప్రతిరోజు సింగరేణి నీటి సరఫరా చేయాలని ఆయన కోరారు.

## అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ టోర్నమెంట్స్ లో ఇల్లందు టీం విజయం

-బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్

ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీ సింగరేణి స్కూలు గ్రౌండ్‌లో శుక్ర, శని రెండు రోజులపాటు జరిగిన అంతర్ జిల్లా ఇన్విటేషన్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్లో మొత్తం 10 జట్లు పాల్గొనగా ఫైనల్స్ లో మహబూబాబాద్ పై ఇల్లందు జట్టు విజయం సాధించింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కోరం కనకయ్య మాట్లాడుతూ ఆటలు స్నేహ సంబంధాలు, మానసిక ఉల్లాసం తో పాటు, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని అన్నారు. తన తండ్రి కీర్తిశేషులు కోరం పుల్లయ్య పేరు మీద ఈ ఆటలను ఆడించడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. క్రీడాకారులు రెండు రోజులపాటు ఇల్లందు పట్టణంలో బస చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చదువుతోపాటు ఆటలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిఫరీలు కుమార్, కృష్ణమూర్తి, జాతీయ క్రీడాకారులు విజయ్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మున్నా, సుమిత్, సునీల్, కొత్త రవిచంద్ర తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.



# రాజకీయాలకు అతీతంగా గ్రామాలకు నిధులు మంజూరు చేస్తా

**-గ్రామాల అభివృద్ధి,ప్రజల అవసరాలను గుర్తించాల్సిన బాధ్యత అధికారులదే..**
**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**-పిహెచ్ సి ని సందర్శించిన ఎమ్మెల్యే**
**-సాయిరాం తండా,వెంగన్నపాలెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం**
**-మండల వివిధ శాఖల అధికారులతో సమీక్షాసమావేశం**







జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలో సోమవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పర్యటించారు.పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఆరోగ్య కేంద్ర ప్రాంగణ ప్రాంతంలో పారిశుద్యం,పరిశుభ్రత పర్యావరణం కార్యక్రమంలో భాగంగా చీపురు పట్టి శుభ్రం చేసారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరాల గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సాయిరాం తండా, వెంగన్నపాలెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సహకారంతో నియోజకవర్గం లోని గ్రామాలకు నిధులు తెచ్చే బాధ్యత తనదని,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధి ప్రజల అవసరాలను గుర్తించాల్సిన బాధ్యత అధికారులదని పేర్కొన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి గ్రామ,ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచులు సమన్వయంతో గ్రామాల్లోని ప్రతి పౌరుని పూర్తి సమాచారం సేకరించాలని ఆదేశించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం జరిగిందని, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరమైనదని,రానున్న ఏప్రిల్ నెలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.రైతులకు వరికి గిట్టుబాటు ధర, క్వింటాకు రూ 500 ల బోనస్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమయిందని రాందాస్ నాయక్ పేర్కొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యమంత్రి ల,మంత్రుల సహకారంతో రాజకీయాలకతీతంగా గ్రామాలకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని,అధికారులు గ్రామాల్లో పర్యటించి అవసరమైన చోట్ల సీసీ రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణం వంటి సమస్యలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు.తాను స్నేహపూర్వకంగా అధికారులతో ఉంటానని తనతో గ్రామాల్లోని సమస్యలపై చర్చించి పరిష్కారమయ్యే విధంగా చూడాలని సూచించారు.మండల,గ్రామ స్థాయి అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వైద్యం,విద్య,రక్షణ,పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశాలని ఆయా శాఖల్లో నెలకొన్న సమస్యలను అధికారులు కట్టుదిట్టమైన ప్రణాళిక ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరుకాని అధికారులు,సర్పంచ్ లపై ఎమ్మెల్యే కొంత అసహనం వ్యక్తం చేశారు.గ్రామాలను అభివృద్ధి పరచడంలో సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని,గ్రామాల అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తేనే రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్లను ఉద్దేశించి మాట్లాడారు.గ్రామ సమస్యలపై తనను ఏ సమయంలోనైనా నేరుగా సంప్రదించవచ్చని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచించారు.అనంతరం మండలంలోని షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్,ఎంపీడీవో తాళ్లూరి రవి,సీఐ శ్రీలక్ష్మి,ఏవో దీపక్ ఆనంద్,ఎంఈఓ జుంకీలాల్,ఎంపిఓ తులసీరామ్,మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు,హౌసింగ్ ఏఈ గాడ్విన్,ఆర్ ఐ ఆదినారాయణ, ఎఫ్ ఆర్ వో ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ మధుసూదన్,ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, రామిశెట్టి రాంబాబు,వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు మంగులాల్, కృష్ణ, గంగావత్ నవీన్,బాధావత్ రాంబాబు, భూక్యా చంద్రబాబు,బోడ దుర్గా,అక్కుల నరసింహారావు,చింత జగన్నాథం,కొరసా రమేష్, లక్ష్మీ, సువార్త, అరుణ, సుమలత,లక్ష్మి కుమారి,ఓబీసీ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ,దుద్దుకూరి సుమంత్, మహిళా నాయకురాలు ప్రియాంక, నవీన్ రాథోడ్ నాయకులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్స్, జామెట్రీ కిట్ పంపిణీ




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని పాత కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖని ( తెలంగాణ స్కూల్)లోఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, జామెట్రీ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని 11 డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష చేతుల మీదుగా పంపిణీ చేసారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ పరీక్షా ప్యాడ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి,ఉపాధ్యాయులు ఫ్రెండ్స్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన భవాని, శీతల్, ఫౌండేషన్ సభ్యులు , సిద్ధు , శివ , సత్యసాయి , సన్నీ , వరుణ్ పాల్గొన్నారు. విద్యార్థులు ఈ సహాయానికి ఆనందం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలి

**-ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు.ఈ మేరకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజు ను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా లో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలన్నారు. గతంలో ఉద్యోగులకు 75 రోజుల వరకు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున 90 రోజుల వరకు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయాలని యూనియన్ తరపునకోరామని తెలియజేశారు. జనరల్ మేనేజర్ శాలెం రాజు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు . ఈకార్య క్రమంలో వికేసిఎ నాయకులు గోపు కుమార స్వామి, కాల్వల శ్రీనివాస్,కి. వెంకట స్వామీ, రాజేంద్ర ప్రసాద్, మల్లికార్జున,రహీం,వెంకట్ రాజు, గడ్డం ముకేష్ తది తరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయాలి

**-కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**-డైరెక్టర్ ఈ అండ్ ఎం తిరుమల రావు**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఈ,ఎం) ఎం. తిరుమల రావు అధికారిక పర్యటన లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, జీఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ (ఈ, ఎం) కెసిహెచ్పి ఎస్.వి.రామ మూర్తితో సంబంధిత అధికారులు కలిసి సోమవారం పికేఓసి-2, కేసిహెచ్పి ను సందర్శించారు. అనంతరం జి.ఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏరియాకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని మణుగూరు ఏరియాలో కొనసాగుతున్న గనుల కార్యకలాపాలు, అభివృద్ధి పనులు, ఉత్పత్తి పరిస్థితులు, యంత్రాల నిర్వహణ మరియు భద్రతా చర్యలపై డైరెక్టర్ కు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ,ఎం) అధికారులతో చర్చిస్తూ సింగరేణి సంస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా వినియోగించడంతో పాటు ఆధునిక పద్ధతులను అమలు చేయడం ద్వారా గనుల కార్యకలాపాలను మరింత సమర్ధవంతంగా నిర్వహించవచ్చన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పని చేయాలని, అలాగే భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గనుల నిర్వహణలో యంత్రాల సమర్థ వినియోగం, నిర్వహణ పద్ధతులు, ప్రాజెక్టుల సమయపాలన వంటి అంశాలపై కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా పి.కే.ఓసి నుండి కే.సి.హెచ్.పి వరకు నిర్మాణంలో కొనసాగుతున్న బెల్ట్ కన్వేయర్ ప్రాజెక్ట్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పి.కె. ఓసి గనిలో తవ్వబడుతున్న బొగ్గును కే.సి.హెచ్.పి వరకు వేగంగా, సురక్షితంగా మరియు సమర్థవంతంగా తరలించేందుకు ఈ బెల్ట్ కన్వేయర్ వ్యవస్థ కీలకంగా ఉపయోగపడనుందని, ప్రస్తుతం బొగ్గు రవాణా కోసం వినియోగిస్తున్న సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే ఈ బెల్ట్ వ్యవస్థ ద్వారా రవాణా ప్రక్రియ వేగవంతమవడంతో పాటు సమయం మరియు ఖర్చు తగ్గే అవకాశం ఉందని అధికారులు వివరించారు. అలాగే బొగ్గు రవాణాలో యంత్రాల వినియోగం పెరగడంతో ఉత్పత్తి సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగాలని, భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఫ్యాబ్రికేషన్ యార్డ్ లో సాంకేతిక సదుపాయాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పరికరాల తయారీ విధానం, నాణ్యత ప్రమాణాలు, సాంకేతిక అంశాలు మరియు పనితీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులకు అవసరమైన పరికరాల తయారీలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ప్రాజెక్టుల అమలు విధానం, పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర వివరాలు అందజేశారు. మణుగూరు ఏరియాలో అమలవుతున్న సాంకేతిక ప్రాజెక్టులు భవిష్యత్లో సంస్థ అభివృద్ధికి తోడ్పడతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ టు డైరెక్టర్ (ఈ,ఎం) ఆర్. కేశవ రావు, ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి పికెఓసి ఎం. రమేశ్ డిజిఎం (ఈ,ఎం), కార్పొరేట్ కరీముల్లా, డిజిఎం ఆర్.ఎస్. గౌడ్, ఎస్. మధు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభం







చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెం లోని /ఏటీసీలో స్వల్పకాలిక ఆధునిక కోర్సులు రెండు వారాల షార్ట్ టర్మ్ కోర్సులు సోమవారం ప్రారంభమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ) / అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ ) లో కోర్సులు ప్రారంభించారు. ఈ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సింగరేణి జనరల్ మేనేజర్ షాలేమ్ రాజు, సింగరేణి ఎస్.ఓ మేనేజర్ కోటిరెడ్డి, 4 ఇంక్లైన్ గ్రామ సర్పంచ్ అజ్మీరా సింధు, పంచాయత్ సెక్రెటరీ కుమార్, నర్మద, నవా వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ సీహెచ్.శ్రీనివాస్ ముఖ్య అధితిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపల్ జీ. రమేష్ మాట్లాడుతూ స్వల్పకాలిక శిక్షణ కోర్సులు నిరుద్యోగ యువతకు, పాఠశాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. ఈ కోర్సులలో జూనియర్ రోబోట్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామర్ -ఏ ఆర్ సి వెల్డింగ్ , బేసిక్ కోర్స్ ఆన్ ఎలక్ట్రిక్ వెహికల్ , బేసిక్ కోర్స్ ఇన్ సిఎన్ సి లతే మెషిన్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ , బేసిక్ కోర్స్ ఇన్ సిఎన్ సి మిల్లింగ్ , జూనియర్ ప్రోడక్ట్ డేసిగ్నేర్ ఉసింగ్ సిఏడి ,అవేర్నెస్ కోర్సెస్ ఆన్ ప్రాసెసింగ్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ వంటి కోర్సులు ఉన్నాయని, ఈ కోర్సులు ఈ నెల 09 నుండి 13 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిక్షణ కోర్సులకు ఎవరైనా హాజరు కావచ్చని, వయోపరిమితి లేదని, ప్లేస్మెంట్ అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటిఐ కొత్తగూడెం నందు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెం ప్రిన్సిపల్, ఆఫీసు సూపరింటెండెంట్, విజయ లక్ష్మి, శిక్షణా సిబ్బంది, ఆఫీసు సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నప్రసాదా వితరణ..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. సిఐటియు ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు యాదాల జమలయ్య- శ్రావణి దంపతుల చిన్న కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాదా వితరణ చేశారు. ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, ఉప సర్పంచ్ మారగాని అశోక్ ప్రారంభించారు. దంపతులకు శాలువా కప్పి స్వామివారి ఫోటో జ్ఞాపకను చైర్మన్ అందజేశారు. దంపతుల కుమారునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ/ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందులో ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని సైన్స్ విభాగాలకు చెందిన ప్రయోగశాలలను సమగ్రంగా పరిశీలించి స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయన శాస్త్రం మరియు భౌతిక శాస్త్రం విభాగాలకు సంబంధించిన ప్రయోగశాలలను ఆయా విభాగాధిపతులు పరిశీలించారు. అదేవిధంగా ప్రయోగశాలల శుభ్రత, భద్రతా ప్రమాణాలు మరియు పరికరాల సంరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. తదుపరి ప్రతి విభాగానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, పరికరాల కొనుగోలు రికార్డులు, వినియోగ వివరాలు, ప్రయోగశాల నిర్వహణ పత్రాలు వంటి పత్రాలను కూడా సవివరంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా జరుగుతున్నట్లు, ప్రయోగశాలలలో ఉన్న పరికరాలు మరియు స్టాక్ వివరాలు సరైన విధంగా నమోదు చేసినట్లు విభాగాధిపతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా ప్రయోగశాలల నిర్వహణను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కళాశాలలోని సైన్స్ విభాగాల ప్రయోగశాలల నిర్వహణ, పరికరాల సంరక్షణ, రికార్డుల నిర్వహణ సక్రమంగా కొనసాగుతున్నట్లు వెల్లడైంది. విద్యార్థులకు నాణ్యమైన ప్రాయోగిక విద్య అందించడంలో ఈ ప్రయోగశాలలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ భౌతిక శాస్త్ర విభాగ అధిపతి టి ప్రభాకర్ రావు, పి కృష్ణవేణి డాక్టర్ రాకేష్ శ్రీరామ,డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# 10న రచ్చ రవి మరో కోణం..?

**-సినీనటులు రచ్చ రవి అసమాన్యుడు...**

**-నీ రుణం తీరేదెట్ల ఆవిష్కృతం.... అద్భుత యోచన శైలికి మా రచ్చ ప్రతిభా నిదర్శనం..**

**-మహిళా మణుల ఆదర్శశీ .నేటి సమాజానికి దిక్సూచి..**

**-సినీ నటులు రచ్చ రవి రూపొందించిన..పోస్టర్ ఆవిష్కరణ సభలో ప్రముఖ సినీనటులు, రచయిత తనికెళ్ళ భరణి..**



**ఖమ్మం సూర్య ప్రతినిధి**



మే 10 న మా రచ్చ రవిలి తన రచనలతో మరో కోణాన్ని ఆవిష్కరించబోతున్నాడని తెలుపడానికి సంతోషిస్తున్నానని, తన చేతుల మీదుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకకు చెందిన ఆకాశంలో. సగ భాగం మహిళ.. ఆ మహిళకు చెందిన క్యాప్షన్.. దృశ్య రూపంలో "నీ ఋణం తీరేది ఎట్ల" అని పోస్టర్ ను ఆవిష్కరింప చేసిన రచ్చ రుణం నేను తీర్చుకునేదెట్ల అన్న మాదిరిగా స్తితి నెలకొందని, మా రచ్చ ఇంతింతై వటుడింతై అన్నట్లుగా జబ్బర్ధస్త్ స్కిట్ లతో తన బుల్లితెర నటనా రూపాన్ని తెలుగు ప్రజలకు అందించి నేడు సెల్యులాయిడ్ పై తన నటన విశ్వరూపాన్ని విశ్వవ్యాప్తం వలయంలో . మీ.. మా.. రచ్చగా... రచ్చ రచ్చ.. చేస్తూ... మనందరినీ నవ్వించడమే కాకుండా.. పూర్తి నిడివి ప్రధాన పాత్రల్లో 24 ఫ్రేమ్స్ లో రచ్చ ఒక ఫ్రేమ్ లో నిలిచాడంటే మీ అందరి అభిమానం, ఆ..విశ్వ నాధుడి ఆశీస్సులతో..మా దీవెనలతో రచ్చ ఇగ..ఆగడు... కుదురుగా కూసోడు...నటనే ప్రాణంగా భావిస్తూ...తన సినీ ప్రయాణంలో కోట్లాది ప్రేక్షక దేవుళ్ళ అభిమానంతో పాటు.సినీ కళామతల్లి దీవెనలు మెండుగా కలిగి ఉన్న రచ్చ... మరో కోణం చూడాలన్న ...వినాలన్న మే 10 వరకు నిరీక్షించాల్సిందే అంటున్నడు.. రచ్చ ఏది చేసిన ప్రత్యేకతకు అదే ప్రత్యేకత అయి విశిష్టమవుతుందని, ఇన్నోవేటివ్ గా చేసే ప్రతి చర్య. అద్భుత కావ్యంగా, రచనగా ప్రేక్షక దేవుళ్ళకు వరశీగా మారుతుందని తాను ఆశిస్తున్నట్లు వివరించారు. అనంతరం సిని నటులు "రచ్చ" రవి పోస్టర్ విడుదలకు కు సంబంధించిన విషయాలను తెలియజేస్తూ నగర ప్రజల ప్రోత్సాహం తల్లి దండ్రుల ఆశీర్వాదం తో ఇప్పటివరకు బుల్లి, వెండి తెర లపై అనేక వైవిధ్య పాత్రలను పోషించే అవకాశం దక్కిందని, ఇప్పటివరకు సుమారు 150 సినిమాలలో విభిన్న పాత్ర లలో నటించే అవకాశం దక్కిందని తాను నటించిన అన్ని పాత్రలు సంతృప్తి ను కలిగించాయని, మహిళ లేనిదే సమాజం లేదని అమ్మ గా అక్క గా చెల్లిగా భార్యగా విభిన్న పాత్రలు పోషించేది కేవలం మహిళలేనని మార్చి 8 న మహిళా దినోత్సవం సందర్భం గా "నీ రుణం తీరేది ఎట్ల?" అనే పోస్టర్ ను ఆవిష్కరించుకోవడం జరిగిందని,ఇదే క్రమం లో మహిళా మణులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఇందుకోసం మే 10 న మరో ఆవిష్కరణకు సిద్ధం అవుతున్నట్లు ఈ సందర్భం గా "రచ్చ" రవి తెలిపారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత మరో జన్మ నాకు సినీ కళామతల్లే అని భావోద్వేగానికి లోనవుతూ.. మహిళమనులకు ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ.. "మే 10 న రచ్చ మరో కోణం కోసం ప్లీజ్ వెయిట్ అంటున్నాడు మరీ.. ఇంతకి ఆ సస్పెన్స్ కు తెరతీయాలంటే మనమంతా ఆగక తప్పదు మరీ.. సో మన రచ్చన్న కు ఆల్ ది బెస్ట్ చెప్పేస్తే పోలే.. ఓ రచ్చాన్నో... ఆల్ ది బెస్టన్నో...

# డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తమే కీలకం : సైబర్ క్రైమ్ డీఎస్పీ




**ఖమ్మం (సూర్య బ్యూరో):**






డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటమేనని సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అన్నారు. కిన్నెర నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా డీఎస్పీ మాట్లాడుతూ. .బ్యాంక్ ఖాతా నుండి డబ్బు పోతే, వెంటనే బ్యాంక్‌కు సమాచారం అందించి ఖాతాను స్తంభింపజేయాలని తెలిపారు.అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకపోవడం, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగిం చడం, వ్యక్తిగత/బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోక పోవడం ద్వారా ఆన్‌లైన్ మోసాలను అరికట్టవచ్చని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లయితే, వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ స్టాకింగ్, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్ మోసం, డిజిటల్ అరెస్ట్,వ్యాపార పెట్టుబడి,లోన్ యాప్, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు, ౹ావీ కిసాన్ యోజన ఘాఖ, బెట్టింగ్ యాప్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, 1930, చీజ౯ా పోర్టల్ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబర్ నేరాలపై విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.

# ఖమ్మం మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం

**-డబ్ల్యూజేఐ, ఖమ్మం సుమన్ టీవిల సంయుక్త ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం.చీరెలు మెమేంటోల అందజేత**

**-హాజరైన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు**



**ఖమ్మం సూర్య ప్రతినిధి**



ఖమ్మం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని ఆదివారం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), ఖమ్మం సుమన్ టీవిల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులు, న్యూస్ రీడర్లు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టుల సన్మానోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ (సీక్వెల్ రిసార్ట్స్)లో జరిగిన ఈ సన్మానోత్సవంలో సి.హెచ్ సూర్య కుమారి (సీనియర్ జర్నలిస్ట్), కె. వినీత (సుమన్ టీవి ), ఎం. నవ జీవన ప్రియ (మనం జర్నలిస్ట్), షేక్ షాహిన్ (యూట్యూబర్), వైదేహీ (సుమన్ టీవి), నాయిని స్వాతి (వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్), అడబాల మహేశ్వరి (సుమన్ టీవి)లను డబ్ల్యూజేఐ నాయకులు, ఖమ్మం సుమన్ టీవి ప్రతినిధులు ఘనంగా శాలువాలతో సత్కరించి, మెమేంటోలను అందజేశారు. చీరెలను బహుకరించారు. ఈ సందర్భంగా డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, ఖమ్మం సుమన్ టీవి ఇంచార్జ్ అమరనేని రామకృష్ణ, సుమన్ టీవి లీగల్ ప్రతినిధి స్వరూప్ మాట్లాడుతూ నేటి సమాజ గమనాన్ని మార్చడంలో, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ రంగంలో మహిళలు అడుగు పెట్టడం ఒక ఎత్తయితే, సవాళ్లను ఎదుర్కొని రాణించడం మరో ఎత్తుని పేర్కొన్నారు. ఒకప్పుడు జర్నలిజం అంటే కేవలం పురుషులకే పరిమితమైన రంగం అనే భావన ఉండేదని, కానీ నేడు ఆ భావన పటాపంచలైందన్నారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ నుండి, స్టూడియోలో చర్చల నిర్వహణ వరకు మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, అణచివేతలను వెలుగులోకి తీసుకు రావడంలో సామాజిక స్పృహ కలిగిన మహిళా జర్నలిస్టులు ముందుంటున్నారని ప్రశంసించారు. యుద్ధ ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలు, క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి మహిళా జర్నలిస్టులు రిపోర్టింగ్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఒక మహిళా జర్నలిస్తులు రాసే వార్తల వెనుక కేవలం సమాచారం మాత్రమే ఉండదని, ఒక తపన, ఒక పోరాటం, సమాజం పట్ల బాధ్యత ఉంటుందన్నారు. నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం ఎంతో వేగంగా మారుతున్నా, పని ఒత్తిడి పెరుగుతున్నా, ఏమాత్రం వెనకడుగు వేయకుండా పురుషులతో సమానంగా, కొన్ని సార్లు వారి కంటే మిన్నగా పని చేస్తున్న తీరు అమోఘమన్నారు. మహిళా జర్నలిస్టులను సన్మానించడం అంటే కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదని, వారు పడుతున్న శ్రమను, వారి వృత్తి పట్ల వారికి ఉన్న నిబద్ధతను గుర్తించడమని పేర్కొన్నారు. అడ్డంకులను అధిగమించి, అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగుతున్న ప్రతి మహిళా జర్నలిస్టుకు ఈ సన్మానం ఒక చిన్న కృతజ్ఞత మాత్రమేనని పేర్కొన్నారు. వారు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ డబ్ల్యూజేఐ, ఖమ్మం సుమన్ టీవిల సంయుక్త ఆధ్వర్యంలో మీడియా రంగంలో పని చేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించడం అభినందనీయమన్నారు. గతంలో ఎవరూ ఇటువంటి కార్యక్రమాలు చేయలేదన్నారు. ఈ సన్మానోత్సవంలో డబ్ల్యూజేఐ జిల్లా కోకన్వీనర్ ఎన్. రామకృష్ణ, జిల్లా నాయకులు జి. నారాయణ రావు, పోటు శ్రీనివాస రావు, ఎనిగళ్ళ శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, ఖమ్మం సుమన్ టీవి సలహాదారులు మచ్చ గౌతమ్, పోటు వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూ బాధితులకు అండగా జన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత








**ఖమ్మం (సూర్య బ్యూరో):** వెలుగుమట్ల భూబాధితులకి మద్దతుగా విశారదన్ మహారాజ్ బి సి ఎస్ సి ఎస్ టి జాక్ చైర్మన్ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మరియు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో భారీ ధర్నా జరిగినది ఈ ధర్నాలో భూధాన్ భూముల్లోనే ఇండ్లు కూల్చివేసిన స్థలంలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసి ప్రభుత్వం పేదల ఇండ్లను నోటీసులు లేకుండా కూల్చి వేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు ప్రభుత్వం తక్షణమే వారందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి పొ డకంటి రాంబాబు గుడిసె బాలయ్య, దుర్గాప్రసాద్ మహారాజ్ డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి బసవయ్య మహారాజ్ , సంగమేశ్వరరావు , ఖమ్మం జిల్లా డీఎస్పీ నాయకులు జేఏసీ నాయకులు ప్రజాసంఘా నాయకులు జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ మహిళావ్యాపారవేత్తగా 'కూరపాటి మంజుల' ఎంపిక

## = తెలంగాణ భాష సంస్క్రృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ చే 'గోల్డన్ నంది' అవార్డు బహుకరణ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాష సంస్క్రృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ,ఎం జి ఎఫ్ టి వి చే ఖమ్మం నగరానికి చెందిన వ్యాపార వేత్త కూరపాటి మంజుల గోల్డన్ నంది అవార్డుకు ఎంపికయ్యారు.ఈమేరకు ఆదివారం హైద్రాబాద్ లో తెలుగుయూనివర్శిటి లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు,ఎమెల్సి,నటుడు అద్దంకి దయాకర్ చేతుల మీదుగా అందజేశారు. గోల్డన్ నందితో కూడిన జ్ఞాపిక,ప్రశంస పత్రాన్ని అందజేశారు. కొన్ని దశబ్ధాలుగా పెట్రో వ్యాపార రంగంలో రాణించడంతోపాటు స్వచ్చంధ సేవా కార్యక్రమాలనునిర్వహిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఖమ్మం నగరంలో మహిళా ఎంట్రప్రెజర్ గా గత రెండు దశబ్దాలుగా ఆమె పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నాను. పురుషులు నిర్వహించే వ్యాపారంలో ఖమ్మం జిల్లాలో తొలిసారిగా ఐ వో సి డీలర్ షిపు తీసుకొని ఖమ్మం నగరంలో బొనకల్ రోడ్డులో విజయవంతంగా పెట్రోల్ బంక్ ను నడిపిస్తున్నారు.ఆమె భర్త (డా.కూరపాటి వెంకటేశ్వర్లు) డాక్టర్ కావడంతో ఆయన ఆసుపత్రికే పరిమితం కావడంతో ఆమె మేనేజర్ లేకుండానే వ్యాపార లావాదావేవిలను స్వయంగా అని తానే నిర్వర్తిస్తూ మరో 15మందికి ఉపాధి కల్పిస్తున్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.2001 మున్సిపల్ ఎన్నికల్లో ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా అప్పటి టిడిపి పార్టీ తరుపున పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో అపజయం పొందారు.ఆ తరువాతనే ఆమె వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి విజయవంతంగా రాణిస్తున్నారు.కోవిడ్ సమయంలో ఎంతో మంది బాదితులకు నిత్యవసర సరుకులను అందజేసి సహాయపడ్డారు. ప్రతి ఏటా తమ పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు వస్తున్నారు. పెట్రోడీలర్స్ అసోసియేషన్ తరుపున కూడా అనేక స్వచ్చంధ సేవా కార్యక్రమాలను




నిర్వహిస్తున్నారు.ఖమ్మం నగరంలో మున్నేరు వరదల సమయంలో వరద బాదితులకు బ్లాంకెట్లను పెద్ద ఎత్తున్న పంపిణి చేశారు.వ్రద్దాశ్రమంలో అనాదలకు అవసరం అయ్యే దుప్పట్లను,టవళ్ళను ,ప్లేట్లను కూడా పంపిణి చేశారు.ఐ ఎం ఏ, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ ఇతర స్వచ్చంధ సంస్దలు నిర్వహించే అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు.మహిళలకు సంబంధించి జాగ్రతం చేసే పలు కార్యక్రమాల్లో పాలు పంచుకున్నాను పెట్రోల్ ను పొదుపుగా వాడకం పై అవగాహన కార్య క్రమాలను కూడా నిర్వహించారు.తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి మరియు తెలంగాణ భాష సంస్క్రృతిక శాఖ మరియు మాక్షా గ్లోబల్ ఫౌండేషన్ ,ఎం జి ఎఫ్ టి వి యజమాన్యాన్నికి కూరపాటి మంజుల ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..

## -డాక్టర్ మహమ్మద్ ఫర్వా సేవలు నేటి యువతులకు ఆదర్శనీయం.
## -ఫిట్ ఇండియా అంబాసిడర్ గా డాక్టర్ మహమ్మద్ ఫర్వా ఎంపిక కావడం గర్వకారణం.
## -శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత డాక్టర్ జీవి.



**ఖమ్మం.సూర్య ప్రతినిధి.**

లినేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలనీ... ప్రతి విభాగంలో అకుంఠిత దీక్ష, కృషి, పట్టుదలతో ముందుకు సాగినప్పుడే మహిళలు అన్ని రంగాలలో రాణించడం సాధ్యమవుతుందని శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జీవి) అన్నారు.. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని భారతదేశ వ్యాప్తంగా తన సామాజిక సేవలను విస్తరింపజేస్తూ ఫిట్ ఇండియా అంబాసిడర్ గా ఎంపికైన డాక్టర్ మహమ్మద్ ఫర్వాను ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపి ఖమ్మంలోని లాక్మి బ్యూటీ సెలూన్ లో ఆమెను ఘనంగా సత్కరించారు.. ఈసందర్భంగా డాక్టర్ జీవీ మాట్లాడుతూ... పలు క్రీడా విభాగాలలో మహిళా క్రీడాకారులు తమ ప్రతిభను భారతదేశ ఖ్యాతిని చాటిన బాక్సింగ్ దిగ్గజం నిఖత్ జరీన్, సెటిల్ బ్యాట్మెంట్. పీవీ సింధు,, అంతరిక్షాన్ని అధిరోహి ంచిన సునీతా విలియమ్స్ లాంటి మహోన్నత ధీశాలి మణులు మన భారత మహిళా మహోన్నతులు కావడం గర్వించదగ్గ విషయమని వారిని, డ డాక్టర్ మహమ్మద్ ఫర్వా సేవలను ఆదర్శంగా తీసుకుంటూ.. నేటి యువతులు ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.. అనంతరం డాక్టర్ మహమ్మద్ ఫర్వా మాట్లాడుతూ... తాను సామాజిక సేవల కోసం ఒక ఎన్జీవో ని స్థాపించి తన సేవలను విశ్వవ్యాప్తం చేస్తున్నానని, ఓవైపు న్యాయవాద వృత్తి, మరోవైపు క్రీడలను ప్రోత్సహిస్తూ.. తన కుటుంబాన్ని చూసుకుంటూ.. మహిళల ముఖారవిందానికి మెరుగులు దిద్దే విభాగ బ్యూటీ లాక్మి సెలూన్ నిర్వర్తిస్తూ... తన తండ్రి సహకారంతో ముందుకు సాగుతున్నానని వెల్లడించారు..



# మహిళా శక్తికి ప్రెస్ క్లబ్ (హెచ్-2843) ఘన వందనం

-సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది
- వేల్పుల విజేత, ఐసీడీసీఎస్ అధికారిణి
-జర్నలిజం రంగంలో మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి
- టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు
-గృహిణులే ఇంటిని నడిపించే శక్తులు
- అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్-- హెచ్ 2843) మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజం లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీసిఎస్ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి జీవితంలో కూడా మహిళలు ముందంజలో నిలవడం సమాజానికి ఆదర్శమని అన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే పురుషుల కోసం సహకార ఎంతో అవసరమని అన్నారు. నా భర్త సహకారమే నా ఈ విజయ రహస్యం తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడి మీ ముందు మాట్లాడుతున్నాను, అంటే దానికి నా భర్త అందించిన పూర్తి సహకారమే నా విజయానికి కారణమని విజేత భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను చేరుకోవాలంటే భర్తతో వెన్నుదన్నుగా నిలిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత మాట ల్లోనే కాకుండా కార్యరూపంలో కనిపించాలన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలను కొనియాడుతూ, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ లు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో మహిళా విలేక రులు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్ ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణి రమాదేవి, న్యాయవాది శృతి, ఏఎస్ఐ పి లక్ష్మి,విలేకరి నవజీవన ప్రియ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్రావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి భద్రయ్య, జిల్లెల మహేష్, యాంకర్ నాయిని స్వాతి, యాంకర్ హర్షిక, యాంకర్ రేష్మ, అంతోటి నాగమణి, గౌరవరపు సునీత తదితరులతో పాటు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.